



www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SUNDAY 26TH JULY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 130 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 26 జూలై 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :130 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి సమస్య రాకూడదు

- అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క

హైదరాబాద్,జులై 25 దేశవ్యాప్తంగా ఎల్ నీనో పరిస్థితులు నెలకొన్నాయని, ఆ ప్రభావం తెలంగాణ రాష్ట్రంపై కూడా ఉందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. రాబోయే వేసవి పరిస్థితులు , నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని మిషన్ భగీరథ అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. రాబోయే వంద రోజుల పాటు రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని, నీటి సరఫరాపై ప్రతి 15 రోజులకు ఒకసారి తాను స్వయంగా సమీక్ష నిర్వహిస్తానని స్పష్టం చేశారు. విధుల పట్ల అశ్రద్ధ లేదా అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## విద్యార్థులే నిజమైన దేశభక్తులు

- ఉద్యమించిన విద్యార్థులకు హ్యాట్సాఫ్
- రాహుల్, ప్రియాంకల హర్షం

న్యూఢిల్లీ,జులై 25 కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉద్యమించిన విద్యార్థులకు హ్యాట్సాఫ్ చెబుతూ, వారే నిజమైన దేశభక్తులని కొనియాడారు. విద్యార్థులు తమ హక్కుల కోసం, పారదర్శకమైన విద్యా వ్యవస్థ కోసం చేసిన పోరాటం దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమని రాహుల్ పేర్కొన్నారు. వారి ఐక్యత, పట్టుదల చూస్తే గర్వంగా ఉందని ఆయన అన్నారు. ఈ పరిణామం విద్యా రంగంలో సంస్కరణలకు దారి తీస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'విద్యార్థులపై ఎవరైతే దాడి చేసి, వారిని కొట్టి, వారిపై కాల్పులు జరిపారో, వారందరికీ శిక్ష పడాల్సిందే. ఈ విషయాన్ని ప్రభుత్వానికి మరోసారి గుర్తు చేస్తున్నాను' అని రాహుల్ పేర్కొన్నారు. అలాగే, దేశ విద్యార్థుల గౌరవం, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని భారత ప్రధానమంత్రి దాడులకు గురైన విద్యార్థులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల

➤ మిగతా 2వ పేజీలో..



## చట్టసభల వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి

- అప్పుడే యువతకు రాజకీయ అవకాశాలు వస్తాయి
- తెలంగాణ అసెంబ్లీలో ఈ మేరకు తీర్మానం చేస్తాం
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న సిఎం రేవంత్

హైదరాబాద్,జూలై25 చట్టసభలకు పోటీ చేసే వయసును 21 ఏళ్లకు తగ్గించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని, అప్పుడే నీతిమంతమైన రాజకీయాలు సాగుతాయని అన్నారు. దేశంలో అధికారంలో వారు భాగస్వాములు కావాల్సి ఉందన్నారు. నీట్ పశ్నపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా దిల్లీలో ఆందోళన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడిని నిరసిస్తూ హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కొన్ని దేశాల్లో అమల్లో

➤ మిగతా 2వ పేజీలో..

## మోదీ మొండి వైఖరికి దక్కిన ఓటమి

### కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



న్యూఢిల్లీ,జులై 25 : ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. దీనిపై తాజాగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. దేశంలోని విద్యార్థుల గొంతుక ఎట్టకేలకు అహంకారపూరిత ప్రభుత్వ గడపను తాకిందని ఖర్గే వ్యాఖ్యానించారు. విద్యావ్యవస్థ ప్రక్షాళనను కోరుతూ దేశవ్యాప్తంగా వీధుల్లోకి వచ్చి గళమెత్తిన లక్షలాది మంది యువత సాధించిన విజయమిదని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఇది సత్యానికి లభించిన విజయమని, ప్రధాని మోదీ మొండి వైఖరికి దక్కిన ఓటమి అని వ్యాఖ్యానించారు. అవినీతిమయమైన ఈ ప్రభుత్వం కారణంగా నష్టపోయిన కుటుంబాలు అన్నింటిదీ ఈ విజయమని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణ కోసం పార్లమెంటు నుంచి వీధుల వరకు ఏకతాటిపై నిలిచి పోరాడిన ప్రతిపక్షాల ఐక్యతే ఈ విజయానికి కారణమని ఆయన స్పష్టంచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ యువతరానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరసనలు తెలుపుతున్న విద్యార్థులపై

➤ మిగతా 2వ పేజీలో..

## రియల్ ఎస్టేట్ రంగంపై గోబెల్స్ ప్రచారం నమ్మొద్దు

- రెండున్నర ఏళ్లలో దాదాపు 40 శాతం రియల్ వృద్ధి
- త్వరలో మూసీ సుందరీకరణకు టెండర్లు
- రియల్ ఎస్టేట్‌తో పాటు పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార శాఖ మంత్రి పొంగులేటి



హైదరాబాద్,జులై 25 : రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని కొంతమంది ఉద్దేశపూర్వకంగా గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని దీనిలో ఏమాత్రం నిజం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖ మంత్రిగా స్పష్టమైన ఆధారాలు, వివరాలు ఉన్నాయని అందువలన అటువంటి ప్రచారాలను నమ్మాల్సిన అవసరం లేదని అన్నారు. శనివారం నాడు నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల ప్రజా ప్రభుత్వ పాలనలో సుమారు 15 నుంచి 20 శాతం రియల్ ఎస్టేట్ అభివృద్ధి జరిగిందని , 40 శాతం వరకు ఎ÷-లాట్ల విక్రయాలు వృద్ధిచెందాయని అన్నారు. గడచిన పదేళ్లతో పోలిస్తే ఈ రెండున్నర ఏళ్లలో రెసిడెన్షియల్ మార్కెట్ విశేషంగా పెరిగిందని, దీనికి సంబంధించి తమ స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో పెరిగిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్యనే నిదర్శనమన్నారు. రియల్ ఎస్టేట్ పడిపోయిందని కొంతమంది పనిగట్టుకొని ఈ ప్రభుత్వంపై బురద చల్లేందుకు ఈ గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని వాటిని

➤ మిగతా 2వ పేజీలో..



## కేంద్రమంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

- నీట్ ఆందోళనతో దిగివచ్చిన ప్రధాన్
- దేశ వ్యతిరేక శక్తులకు అవకాశం ఇవ్వరాదనే నిర్ణయం

న్యూఢిల్లీ,జూలై25 నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. శనివారం ఆయన తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్రమోడీకి పంపారు. యువత, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) నిరసనలకు కేంద్ర మంత్రి దిగొచ్చారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. తన రాజీనామా లేఖలో ఆయన మాట్లాడుతూ.. గత నాలు దశాబ్దాలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్కరణలోకి పనిచేస్తున్నామని తెలిపారు. దేశ యువత ఆకాంక్షలను నెరవేర్చడంతో తన నైతిక బాధ్యతగా భావించినట్లు లేఖలో పేర్కొన్నారు. 2026 మే 3న నిర్వహించిన నీట్ పరీక్షలో అవకతవకలు వెలుగులోకి రావడంతో కేంద్ర ప్రభుత్వం వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించిందని గుర్తు చేశారు. పరీక్షను రద్దు చేసి, మళ్లీ నిర్వహించడంతో పాటు వచ్చే ఏడాది నుంచి కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో నిర్వహించాలని

➤ మిగతా 2వ పేజీలో..



## నేటితరం యువత ఆలోచనాపరులు

- వారిని అర్థం చేసుకుని ప్రేమగా చర్చించాలి
- ఆదేశాలతో కాదు..అర్థవంతమైన చర్చలతో సాగాలి
- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సంచలన వ్యాఖ్యలు

➤ మిగతా 2వ పేజీలో..

## ధర్మేంద్ర రాజీనామాతో జంతర్‌మంతర్ వద్ద ఉద్రిక్తత

- మరోమారు రెచ్చిపోయి పోలీసులపై రాళ్ల దాడి
- ఇద్దరు పోలీసులకు తీవ్ర గాయాలు
- సంబరాల్లో మునిగిపోయిన విద్యార్థులు

న్యూఢిల్లీ,జులై 25 కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రకటించిన వెంటనే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. నిరసనకారులు పోలీసులపై రాళ్ల దాడికి దిగారు. నిరసనకారుల రాళ్లదాడిలో ఇద్దరు పోలీ సులు గాయపడ్డారు. వారి తలలకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడ్డ పోలీసులను వెంటనే ఆస్పత్రికి తరలించారు. పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు భాష్పవాయు గోళాలు ప్రయోగించారు. నిరసనకారులపై లాఠీఛార్జ్ చేశారు. ఈ నేపథ్యంలోనే జంతర్ మంతర్ వద్ద అదనపు బలగాలు మోహరించాయి. ప్రస్తుతం అక్కడి పరిస్థితి అదుపులోనే ఉన్నట్లు సమాచారం. మరోవైపు విద్యార్థులు



సంబరాల్లో మునిగిపో యారు. అభిజిత్‌ను అభినందిస్తూ భుజాలపైకి ఎత్తుకున్నారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే హర్షం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యం, విద్యార్థులు సాధించిన విజయంగా పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్ వివాదంపై కొన్ని వారాలుగా కొనసాగిన నిరసనల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేలా విద్యార్థులు ఒత్తిడి తెచ్చారని అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు, దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సామూహిక సంకల్పానికి లభించిన విజయమని ఆయన అభివర్ణించారు. కాగా, నిరంతర శాంతియుత నిరసనలు మార్పును తీసుకురాగలవని చెప్పడానికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఒక నిదర్శనమని అభిజీత్ దిప్కే తెలిపారు. 'ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. మీరు భయపడకపోతే, ఈ ప్రభుత్వానికి తలొగ్గకపోతే, మనం ఎవరితోనైనా రాజీనామా చేయించగలమని చెప్పడానికి ఇది నిదర్శనం' అని అన్నారు. అలాగే నీట్ పేపర్ లీక్ వివాదం తర్వాత ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల పేర్లను దీప్కే గుర్తు చేసుకున్నారు. వారి స్మృతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించాలని నిరసనకారులను

➤ మిగతా 2వ పేజీలో..

# కేంద్రమంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

నిర్ణయించినట్లు తెలిపారు. 20 లక్షల మందికి పైగా విద్యార్థుల కోసం తిరిగి పరీక్ష విజయవంతంగా నిర్వహించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో జూన్ 21నపరీక్ష విజయవంతంగా పూర్తయిందని అన్నారు. తాను మొదటి రోజు నుంచే బాధ్యత తీసుకున్నాని, ఎగ్జామ్ మాఫియా వల్ల ప్రతిభావంతులైన విద్యార్థులు నష్టపోకుండా కృషి చేశానని పేర్కొన్నారు. జూలై 16న ప్రకటించిన ఫలితాల్లో పేద, వెనకబడిన వర్గాలకు చెందిన అనేక మంది విద్యార్థులు విజయాన్ని సాధించడం సంతోషకరమని అన్నారు. ఇదే సమయంలో బాధ్యతయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు విద్యార్థుల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం తనను బాధించిందని చెప్పారు. గత 10 రోజులుగా జరిగిన పరిణామాలు కలిచివేశాయని, ఇది నా వ్యక్తిగత ప్రతిష్టకు సంబంధించిన విషయం కాదని స్పష్టం చేసింది. జంతర్ మంతర్‌తో పాటు దేశవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, దేశవ్యతిరేక శక్తులు దీనిని ఉపయోగించుకోకుండా ఉండేందుకు, జాతీయ ఐక్యత కాపాడేందుకు, విద్యార్థుల భవిష్యత్తు న్యాయపరమైన చిక్కుల్లో పడకుండా ఉండేందుకు, వారు చదువులపై దృష్టి సారించేలా చేయడానే ఉద్దేశంతోనే ప్రధాన మంత్రికి రాజీనామా లేఖ సమర్పించినట్లు వెల్లడించారు. తనపై నమ్మకం ఉంచిన ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రివర్గ సహచరులకు, విద్యాశాఖ అధికారులకు థాంక్స్ చెప్పారు. దేశ సేవే తన జీవిత లక్ష్యమని, భవిష్యత్తులోనూ ఒడిశా ప్రజలు, దేశ యువత కోసం సేవ చేస్తూనే ఉంటానని పేర్కొన్నారు.

## నేటితరం యువత ఆలోచనాపరులు

న్యూఢిల్లీ,జూలై25 నేటితరం యువత ఆలోచనాపరులని, వారిని అర్థం చేసుకుని ముందుకు సాగాల్సి ఉందని ఆర్‌ఎస్‌ఎస్ అధినేత మోహన్ భగవత్ నేటి యువతపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి తరం మార్గదర్శకత్వం లేనిదో లేదా దారి తప్పినదో కాదని స్పష్టం చేశారు. వారిని అర్థం చేసుకోవడానికి ఆదేశాలు ఇవ్వడం కాకుండా అర్థవంతమైన చర్చలు జరపాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో ఢిల్లీ వీధుల్లో విద్యార్థుల నిరసనలతో వాతావరణం అత్యంత వేడెక్కిన తరుణంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 'విశ్వ మాంగల్య సభ' కార్యక్రమంలో మాట్లాడిన మోహన్ భగవత్ తరాల మధ్య పెరుగుతున్న వ్యత్యాసాన్ని ప్రస్తావించారు. 'మేము యువకులుగా ఉన్నప్పుడు విధేయత చూపించే వాళ్లం. కానీ ఇప్పుడు పరిస్థితులు అలా లేవు. నేటి తరం ప్రశ్నించే తత్వాన్ని కలిగి ఉంది. కాబట్టి మనం వారికి ప్రతి విషయాన్ని కారణాలతో సహా వివరించాల్సి ఉంటుంది. వారిపై ఎనలేని ప్రేమను చూపిస్తూ, వారితో సమయం గడపాలి. కుటుంబాల్లో సంభాషణలు తగ్గిపోతుండటం ఆందోళనకరం. యువత నమ్మకాన్ని గెలవాలంటే హుకుం జారీ చేయడం కాదు, వారితో మాట్లాడాలి. వారికి ఓ ఆత్మీయ భావన కలిగించాలి. ఆదేశాలు జారీ చేయడం కాకుండా చర్చలు జరిపి, ఒక ఏకాభిప్రాయానికి రావడం ముఖ్యం అని భగవత్ పిలుపునిచ్చారు. జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ఆందోళనల గురించి భగవత్ ప్రత్యక్షంగా ఎలాంటి ప్రస్తావన చేయకపోయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇతర రాష్ట్రాలకు కూడా పాకిన ఈ సీజేపీ నిరసనలపై ఆయన ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ముఖ్యంగా జూలై 20న పార్లమెంట్ సమీపంలో నిరసనకారులకు, పోలీసులకు మధ్య జరిగిన తీవ్ర ఘర్షణలు ప్రజా ఆగ్రహాన్ని మరింత పెంచాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. మోహన్ భగవత్ గారు, జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న పరిణామాలపై గత నెల రోజులుగా మీరు పాటిస్తున్న మౌనం మీ ఉపన్యాసాల కంటే చాలా శక్తివంతంగా ఉందని విమర్శించారు. నీట్ పేపర్ లీక్ నిరసనల మధ్య ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్తతరం ప్రతి విషయాన్ని ప్రశ్నిస్తోందని, యువతకు సమాధానం ఇవ్వాల్సిందే అని స్పష్టం చేశారు. కొత్తతరంతో తల్లిదండ్రులు ఎక్కువ సమయం గడిపి వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు.ప్రస్తుత సమాజంలో వస్తున్న మార్పులను, యువత ఆలోచనా విధానాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. నేటి కాలంలో ప్రతీది మొబైల్‌లోనే నిక్షిప్తమై ఉందన్నారు. నేటి కుటుంబాల్లోనూ పరస్పర సంభాషణలు తగ్గిపోతున్నాయిని మోహన్ భగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలతో మరింత ఆప్యాయంగా మెలగాలని, వారి కోసం సమయం కేటాయించి మాట్లాడాలని ఆయన హితవుపలికారు. ప్రస్తుతం కొత్తతరం ప్రతి అంశంపై ప్రశ్నలు లేవనెత్తుతోందని, వారికి కేవలం ఆదేశాలు ఇవ్వడం కాకుండా తగిన కారణాలను వివరించాల్సిన బాధ్యత పెద్దలపై ఉందని అభిప్రాయపడ్డారు. విదేశీ దండయాత్రలు, బ్రిటీష్ పాలన వల్ల భారత ప్రజల ఆలోచనా ధోరణి పూర్తిగా మారిపోయిందని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ అన్నారు. బ్రిటీష్ పాలన వల్ల మన సాంప్రదాయాలు తప్పని, విదేశీ పద్ధతులే సరైనవనే భావన భారతీయుల్లో పెరిగిందని వ్యాఖ్యానించారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానానికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. టెక్నాలజీని మానవాళి శ్రేయస్సు కోసం వాడుకోవాలని సూచించారు. అపరిమితమైన కోరికలు, భౌతికవాదం సమాజంలో పోటీని, సంఘర్షణలను పెంచుతాయని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హెచ్చరించారు.

## మోదీ మొండి వైఖరికి దక్కిన ఓటమి

లాఠీచార్జి చేసి, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నటి ప్రియాంక చోప్రా సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించారు. విద్యార్థుల పోరాటాన్ని ప్రస్తావిస్తూ.. ఇది తమ డిమాండ్ల కోసం దృఢంగా నిలబడి నిరసన తెలిపిన యువతకు, ప్రజాస్వామ్యానికి దక్కిన భారీ విజయమని ఆమె పేర్కొన్నారు. ఈ పోస్టు క్షణాల్లో వైరల్ కాగా దీనిపై ప్రియాంక చోప్రా స్పందిస్తూ 'నమస్కారం', 'లవ్' ఎమోజీలను జతచేసి తన మద్దతు చాటారు.

## ధర్మేంద్ర రాజీనామాతో జంతర్‌మంతర్ వద్ద ఉద్రిక్తత

సాధించిన విజయంగా పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్ వివాదంపై కొన్ని వారాలుగా కొనసాగిన నిరసనల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేలా విద్యార్థులు ఒత్తిడి తెచ్చారని అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు, దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సామూహిక సంకల్పానికి లభించిన విజయమని ఆయన అభివర్ణించారు. కాగా, నిరంతర శాంతియుత నిరసనలు మార్పును తీసుకురాగలవని చెప్పడానికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఒక నిదర్శనమని అభిజీత్ దిప్కే తెలిపారు. 'ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. మీరు భయపడకపోతే, ఈ ప్రభుత్వానికి తలొగ్గకపోతే, మనం ఎవరితోనైనా రాజీనామా చేయించగలమని చెప్పడానికి ఇది నిదర్శనం' అని అన్నారు. అలాగే నీట్ పేపర్ లీక్ వివాదం తర్వాత ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల పేర్లను దీప్కే గుర్తు చేసుకున్నారు. వారి స్మృతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించాలని నిరసనకారులను కోరారు.

# రియల్ ఎస్టేట్ రంగంపై గోబెల్స్ ప్రచారం నమ్మొద్దు

పట్టించుకోవద్దని మంత్రి అన్నారు. 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల చొరవ కారణంగానే హైదరాబాద్ ఒక రోల్ మోడల్‌గా రూపొందిందని, వారి దూరదృష్టి వల్లే ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటి సెక్టార్ తదితరాలు 360 డిగ్రీల కోణంలో అభివృద్ధి చెందాయని వివరించారు. అందువల్లే హైదరాబాద్ ఇప్పుడు దేశంలోనే గాక ప్రపంచంలోనే అందరి దృష్టిని ఆకర్షిస్తోందని, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారితో కలసి దావోస్ వెళ్లినపుడు అక్కడ కూడా అధికశాతం పారిశ్రామిక వేత్తలు హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. హైదరాబాద్ నగరం పెట్టుబడులకు గమ్యస్థానం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దూరదృష్టితో ప్రణాళికా బద్ధంగా హైదరాబాద్ నగరాభివృద్ధికి చర్యలు చేపట్టారు. 7వేల కోట్లతో చేపడుతున్న మూసీ ప్రాజెక్ట్ సుందరీకరణ పట్టాలెక్కనుందని మంత్రి పొంగులేటి తెలిపారు. 28 కిలోమీటర్ల తొలి విడత అభివృద్ధికి వారం పది రోజుల్లో టెండర్లు పిలవబోతున్నామని చెప్పారు. అదేవిధంగా పాత బస్తీ తదితరాలను కలుపుతూ రెండవ విడతగా 76 కిలోమీటర్ల మేర 24వేల కోట్లరూపాయిల ఖర్చుతో మెట్రో విస్తరణ కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు. ఇవేగాక ట్రిబుల్ ఆర్ నుంచి ఓఆర్ఆర్ కలుపుతూ రేడియల్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయని తెలిపారు.ప్రపంచంలోనే సుందరనగరమైన హైదరాబాద్ ను రియల్ ఎస్టేట్ రంగం పక్షాన కూడా మరింత అభివృద్ధి చెందడానికి రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధులు సహకారం అవసరమని, ప్రజలకు నమ్మకంగా, సకాలంలో ఎ÷-లాట్లను అందించి వారి అభిమానాన్ని చూరగొనాలని మంత్రి హితవు పలికారు. రాష్ట్రంలో భూముల భద్రత , భరోసా కల్పించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని , వీటిలో కొన్ని చిన్న చిన్నసమస్యలను సాఫ్ట్ వేర్ పరంగా 15-20 రోజుల్లో సరిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కేవలం రియల్ ఎస్టేట్ రంగం కోసమే గాకుండా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు క్యూర్ పరిధిలో తొలివిడతగా

లక్ష ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు నిర్ణయించామని, దీని తర్వాత దఫదఫాలు ఇళ్ల మంజూరు ఉంటుందని మంత్రి చెప్పారు. ప్రజలకు ఇళ్ల నిర్మాణానికి 2-3 లక్షల చదరపు అడుగుల స్థల సేకరణకు ప్రయత్నిస్తున్నామని చెబుతూ రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధుల కోరిక మేరకు ఫాస్ట్ ట్రాక్ సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎఐతో ఉన్న భయాలు తొలగించాలి

- **అపోహలు తొలగిస్తేనే భవిష్యత్**
- **మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల కీలక వ్యాఖ్యలు**

న్యూయార్క్,జూలై25 ప్రపంచమంతా ఏఐ నామస్మరణ వినిపిస్తున్న నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల కీలక వ్యాఖ్యలు చేశారు. ఐటీ రంగంలో మానవ ఉద్యోగాలను భర్తీ చేస్తుందనే నిరంతర భయాల కారణం గా ప్రజలు ఏఐ రంగంపై విశ్వాసం కోల్పోతున్నారని పేర్కొన్నారు. వారి విశ్వాసాన్ని పునరుద్ధరించాలంటే కొన్ని చర్యలు తీసుకోక తప్పదని వ్యాఖ్యానించారు. ఉదాహరణకు ఒక సంస్థ డేటా సెంటర్‌ను నిర్మిస్తున్నట్లయితే.. స్థానిక ప్రజలకు అది ఎంత ఉపయోగకరమో వివరించాలన్నారు. అప్పుడే వారు దాని అవసరాన్ని గుర్తిస్తారన్నారు. ప్రస్తుతం ఉత్పాదకతను మెరుగుపరచడానికి మాత్రమే కాకుండా ఇతర పనులకు కూడా కృత్రిమ మేధను వినియోగిస్తున్నారని సత్యనాదెళ్ల అన్నారు. దీంతో రాబోయే ఏఐ యుగం.. మునుపటిలా కాకుండా భిన్నంగా ఉంటుందని పేర్కొన్నారు. మానవుల పరిజ్ఞానం, సృజనాత్మకత కు ఏఐ సాంకేతికత కలిస్తేనే భవిష్యత్ సంస్థలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఏఐని స్వతంత్ర మేధస్సుగా చూడకూడదని.. మానవ ఆలోచనలను పెంచే, ప్రజల లక్ష్యాల సాధనకు దోహదపడే టూల్‌గా చూడాలన్నారు. ఉద్యోగాల నుంచి కార్మికులను తొలగించి వారి స్థానంలో ఏఐని తీసుకురాకుండా.. మానవ సామర్థ్యాలను పెంపొందించడానికి ఈ సాంకేతికతను ఉపయోగించాలని కంపెనీలకు ఆయన సూచించారు. మానవులు, ఏఐ వ్యవస్థలు ఒకరి నుంచి ఒకరు నిరంతరం నేర్చుకోగల దశలోకి ప్రస్తుత వ్యాపారాలు ప్రవేశిస్తున్నాయన్నారు. కొత్త ఉద్యోగాలను సృష్టించడానికి.. మంచి వేతనాలు నిర్ణయించడానికి కూడా ఏఐని వినియోగించాలని సూచించారు.

# చట్టసభల వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి

ఉన్న విధంగా భారత్‌లోనూ 21 ఏళ్లకే ఎంపీలు, ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అవకాశం రావాలన్నారు. రాహుల్ ప్రధాని అయితే.. చట్ట సభలకు పోటీ చేసే వయసు 21 ఏళ్లకు తగ్గుతుందన్నారు. దేశంలో 30శాతం ఉన్న యువత చట్టసభలకు వెళ్లాలని ఆకాంక్షించారు. విద్యార్థుల పోరాటం ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే తొలగించాలని, వారి విజయాన్ని కాంగ్రెస్ ఖాతాలో వేసుకోబోమని స్పష్టం చేశారు. విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలంతా ఇదే నినాదాన్ని వినిపించాలని సూచించారు. విద్యార్థుల పోరాటం వల్లే కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేశారని, ఇది యువత సాధించిన విజయమని అన్నారు. విద్యార్థుల మోహాల్లో కనిపిస్తున్న ఆనందమే అసలైన విజయమని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చప్పన్ ఇంచ్ ఛాతీ అంటూ గొప్పలు చెప్పుకునే నాయకత్వం.. దేశ యువత ముందు ఓడిపోయిందని విమర్శించారు. అయితే విద్యార్థులపై నమోదైన కేసులు ఇంకా తొలగించలేదని, వెంటనే వాటిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నీట్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించలేదని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకూ వారి తరఫున కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థుల పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రం మెడలు వంచినందుకే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని పేర్కొన్నారు. మోదీ చరిష్మా తగ్గిందని, ఆయన చర్యలను ప్రపంచం ఖండించిందని వ్యాఖ్యానించారు. జెన్ జీ యువతకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని మహేష్ గౌడ్ అన్నారు. 21 ఏళ్లకే చట్టసభల్లోకి వచ్చే అవకాశం కల్పించేలా చట్టం తీసుకురావాలని, ఈ మార్పును తెలంగాణ నుంచే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, జెన్ జీలు పాల్గొన్నారు.

# విద్యార్థులే నిజమైన దేశభక్తులు

ఆకాంక్షలను గౌరవిస్తూ ప్రభుత్వం విద్యా వ్యవస్థను మరింత పారదర్శకంగా, బాధ్యతాయుతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ సూచించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంపై కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశ యువత సాధించిన విజయమని ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆకాంక్షలే అంతిమమని, యువత తమ గళాన్ని వినిపించి కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పిందని అన్నారు. విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలపై విద్యార్థులు చేసిన పోరాటం ఫలించిందని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. ఇది కోట్లాది మంది విద్యార్థుల విజయమని తెలిపారు. విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమించారని, వారి పోరాటం దేశవ్యాప్తంగా చర్చకు దారితీసిందని అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మరింత బాధ్యతగా వ్యవహరించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థలో పారదర్శకత, నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఇది ముమ్మాటికీ విద్యార్థుల విజయం

- **గాంధీ నుంచే తాముశాంతిని నేర్చుకున్నాం**
- **ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై అభిజిత్ దీప్కే**

న్యూఢిల్లీ,జూలై25: నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. దీనిపై సీజేపీ హర్షం వ్యక్తం చేసింది. 'ఇది విద్యార్థుల విజయం' అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ప్రధాన్ రాజీనామాతో దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే మాట్లాడుతూ.. 'శాంతియుతంగా చేసే ఏ ఆందోళనతో అయినా లక్ష్యం తప్పకుండా నెరవేరుతుంది. దీన్ని గాంధీజీ నుంచి నేర్చుకున్నా. ఈ దేశ యువత శాంతియుత నిరసనలు వృథాగా పోలేదు. విద్యార్థుల పోరాటం ఫలించింది. వారి సత్తా ఏంటో తెలిసింది. ఈ విజయం విద్యార్థులందరిది. ప్రజాస్వామ్యం అంటే ఇదే అని ఆనందం వ్యక్తం చేశారు. మాకు రాజకీయాలు అవసరం లేదు. మా డిమాండ్లలో ఒకటి నెరవేరింది. మిగతా రెండూ నెరవేరే వరకు వేచి చూస్తాం. విద్యార్థులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. విద్యార్థులపై పెట్టిన అన్ని కేసులు పూర్తిగా ఎత్తివేయాలి. విద్యావ్యవస్థను ప్రక్షాళన చేసే వరకు ఈ ఉద్యమం ఆగదు. ఈ సాయంత్రం 6.30 గంటలకు కొవ్వొత్తులతో ర్యాలీ చేద్దాం అని సీజేపీ నేతలు యువతకు పిలుపునిచ్చారు.

## హెచ్-1బీ వీసాలపై ట్రంప్ యంత్రాంగం అక్కసు

- **మూడేళ్ల పాటలు వీసాలు నిలిపివేసే బిల్లుకు ప్రతిపాదన**
- **సెనెట్‌లో ప్రవేశపెట్టిన బిల్లు పెట్టిన రిపబ్లికన్ పార్టీ సభ్యుడు టిమ్ షీహీ**

న్యూఢిల్లీ,జూలై25: హెచ్-1బీ వీసాలపై ట్రంప్ యంత్రాంగం విధిస్తోన్న ఆంక్షలతో సతమతమవుతున్న భారతీయులను.. ఇప్పుడు మరో బిల్లు ఆందోళనకు గురిచేస్తోంది. రిపబ్లికన్ పార్టీ సభ్యుడు టిమ్ షీహీ సెనెట్‌లో ప్రవేశపెట్టిన బిల్లులో.. కొత్త హెచ్-1బీ వీసాల జారీని మూడు సంవత్సరాల పాటు నిలిపివేయాలని ప్రతిపాదించారు. అలాగే ట్రంప్ యంత్రాంగం విధించిన లక్ష డాలర్ల ఫీజును చట్టబద్ధం చేయాలని పేర్కొన్నారు. అమెరికన్ కార్మికుల హక్కులకు భంగం కలిగించేలా ఉన్న వీసాలను జారీ చేయకూడని కోరారు. 'ఎండ్ హెచ్-1బీ వీసా యాక్ట్' పేరిట ప్రవేశపెట్టిన బిల్లులో ఈ ప్రతిపాదనలు చేశారు. కొన్ని ప్రత్యేక పోస్టులను నిపుణులైన విదేశీయులతో భర్తీ చేసేందుకు ఈ హెచ్-1బీ ప్రోగ్రామ్‌ను తీసుకువచ్చారు. అంతే గానీ అర్హత ఉండి కష్టపడి పనిచేసే అమెరికన్ల స్థానంలో తక్కువ వేతనాలకు లభ్యమయ్యే విదేశీ శ్రామికులతో భర్తీ చేయడానికి కాదు. నేను తీసుకువచ్చిన బిల్లు హెచ్-1బీ ప్రోగ్రామ్ అసలు ఉద్దేశాన్ని నెరవేర్చేందుకు ఉపయోగపడుతుంది. అందులోని లొసుగుల్ని ఉపయోగించుకోకుండా నివారిస్తుందని పేర్కొన్నారు. అందుకోసం మూడేళ్ల పాటు వీసా జారీని నిలిపివేసి, కఠిన నిబంధనలతో మళ్లీ కొత్తగా ఈ ప్రోగ్రామ్‌ను తీసుకురావాలని కోరారు. కొన్ని నెలల క్రితం రిపబ్లికన్ కాంగ్రెస్ సభ్యుడు ఎలీ క్రేన్ ప్రతినిధుల సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఏటా ఇస్తున్న 85,000 వీసాలను తగ్గించాలని.. లాటరీ విధానం కాకుండా అత్యధిక జీతం ఇచ్చే వారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాలని.. హెచ్-1బీ వీసాదారులు భార్యాపిల్లలను అమెరికాకు తీసుకురావడంపై నిషేధం విధించాలనే ప్రతిపాదనలు ఈ బిల్లులో ఉన్నాయి. అయితే ఇది ఉభయసభల్లో ఆమోదం పొందిన తరవాతనే బిల్లుగా మారనుంది.

## విద్యార్థుల పోరాటానికి తలొగ్గిన మోడీ

- **కేంద్రం దిగిరాక తప్పని పరిస్థితి**
- **మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం**
- **కేంద్రం తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు**

హైదరాబాద్,జులై 25:కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల సుదీర్ఘ ఉద్యమానికి దక్కిన విజయమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. విద్యార్థుల డిమాండ్లపై కేంద్రం దిగివచ్చిందని, ఈ పరిణామం ప్రభుత్వాలకు ఒక కనువిప్పుగా మారాలన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమానికి దక్కిన విజయమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. విద్యార్థుల హక్కులు, వారి భవిష్యత్తు కోసం దేశవ్యాప్తంగా వ్యక్తమైన ఆందోళనల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సి వచ్చిందని ఆయన అన్నారు. విద్యార్థుల ఆవేదనను పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు గురైందని, చివరకు ప్రజల ఒత్తిడి ముందు తలవంచక తప్పలేదని వ్యాఖ్యానించారు. ఇది కేవలం ఒక మంత్రి రాజీనామా మాత్రమే కాదని, ప్రజల గొంతుకకు లభించిన గౌరవమని పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఎంతటి ప్రభుత్వమైనా మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు. ఈ రోజు దిగివచ్చిన ప్రభుత్వం రేపు గద్దె దిగక తప్పదని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. విద్యార్థుల ఆకాంక్షలను విస్మరించిన ప్రభుత్వాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమానికి, కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీయేతర రాజకీయ పక్షాల పోరాటానికి దక్కిన విజయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన అంశాల్లో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయని, వాటి ఫలితంగానే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకను ప్రభుత్వం గౌరవించక తప్పదని, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ తన పదవి కాపాడుకోవడానికే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించారని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ విమర్శించారు. నీట్ పరీక్ష లీక్ జరిగినప్పుడే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఉంటే పరిస్థితి ఇంత వరకూ వచ్చేదే కాదన్నారు. మూడు నెలల పాటు ఎందుకు తాత్సారం చేశారని ప్రశ్నించిన ఆయన.. విద్యార్థులపై పెరిగిన ఒత్తిడి, నిరసనల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల పోరాటానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. యువత తమ దమ్ము ఏంటో నిరూపించారని, వారి పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఉద్యమంలో పాల్గొన్న యువతపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు -ఎక్సైజ్ ఎస్ఐ సాయికుమార్

- నాటు సారాయి విక్రయదారులపై బైండోవర్



రామగిరి, పెద్దపల్లి జిల్లా, జూలై 25 (అక్షరం న్యూస్):

చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని మంథని ఎక్సైజ్ ఎస్ఐ సాయికుమార్ తెలిపారు.మంథని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో గతంలో నాటు సారాయి విక్రయిస్తూ పట్టుబడిన ఆలం సరిత, ఉంద్రాతి రాజేశం, చెవ్వ సరోజన అనే ముగ్గురు వ్యక్తులను రామగిరి మండల తహసీల్దార్ పన్నాది సుమన్ ఎదుట హాజరుపరిచి, బి ఎన్ ఎస్ ఎస్ --2023 సెక్షన్ 129 ప్రకారం ఒక్కొక్కరిని రూ.1 లక్ష జామీనుతో ఏడాది కాలానికి బైండోవర్ చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ రామగిరి మండల పరిధిలో ఎవరైనా చట్టవిరుద్ధంగా నాటు సారాయి తయారీ, విక్రయం లేదా రవాణాకు పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నాటు సారాయికి సంబంధించిన సమాచారం ఉన్నవారు 8712658820 నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది బాలకృష్ణ, రఘుపతి, విజయ్, రవి పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఎస్సీలకు 15 శాతం రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలిబీజేపీ ఎస్సీ మోర్చా



జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: తెలంగాణలో రానున్న అన్ని ఎన్నికల్లో ఎస్సీలకు 15 శాతం రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా పెద్దపల్లి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మచ్చ విశ్వాస్ ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మచ్చ విశ్వాస్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో అమలవుతున్న విధానానికి అనుగుణంగా రాజకీయ రంగంలోనూ ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా సామాజిక న్యాయం, సమానత్వం సాధించాలంటే దళితులకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం అవసరమని పేర్కొన్నారు.రాజకీయ రంగంలో సముచిత ప్రాతినిధ్యం లభిస్తే దళితుల సమస్యలు ప్రజాప్రతినిధుల ద్వారా ప్రభుత్వ దృష్టికి సమర్థవంతంగా వెళ్లే అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుని రాబోయే అన్ని ఎన్నికల్లో ఎస్సీలకు 15 శాతం రాజకీయ రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జనగామ శివరాం, జిల్లా నాయకుడు జనగామ సాగర్, జనగామ మండల ప్రధాన కార్యదర్శి ఇరుగురాళ్ల శివ, తొమ్మిదో డివిజన్ నాయకుడు మాట్ల మహేష్, బీఎల్ఏ నవీన్, బీఎంఎస్ నాయకుడు పులిపాక వెంకటస్వామి, యువ మోర్చా నాయకుడు కల్లపల్లి దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు.. మొక్కలు నాటిన ఎస్సై గోపాల్ రెడ్డి



సూర్యాపేట/ నేరేడుచర్ల, జూలై 25 అక్షరం న్యూస్:

తొలి ఏకాదశి సందర్భంగా నేరేడుచర్ల మండలం సోమారం--బురుగుల తండా గ్రామపంచాయతీ పరిధిలోని బ్రుమాలిక సోమప్ప సోమేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ఎస్సై గోపాల్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటి సంరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బురుగుల తండా సర్పంచ్ మాలోతు నాగు నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ రజిత, వార్డు సభ్యుడు నాగు నాయక్, సురేష్, వినోద్, సైదా తదితరులు పాల్గొన్నారు.



### జాతీయ స్థాయి సామర్థ్యాభివృద్ధి శిక్షణకు

# పెద్దపల్లి జిల్లా ఉపాధ్యాయుడు గడ్డం జగదీశ్వర్ ఎంపిక



జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: జాతీయ విద్యా విధానం--2020 అమలులో భాగంగా ఆంగ్ల భాష బోధనలో నాణ్యమైన అభ్యాస ఫలితాల సాధన, వినూత్న బోధనా విధానాలు, ఉపాధ్యాయుల వృత్తిపరమైన నైపుణ్యాల పెంపు లక్ష్యంగా కర్ణాటక రాష్ట్రంలోని మైసూరులో ప్రాంతీయ విద్యా సంస్థలో ఈ నెల 27 నుంచి 31 వరకు నిర్వహించనున్న ఐదు రోజుల జాతీయ స్థాయి సామర్థ్యాభివృద్ధి శిక్షణకు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యాయుడు గడ్డం జగదీశ్వర్ ఎంపికయ్యారు.తెలంగాణ నుంచి ఎంపికైన ఎనిమిది మంది ఆంగ్ల భాష ఉపాధ్యాయుల్లో ఒకరిగా నిలిచిన జగదీశ్వర్ ప్రస్తుతం పి.ఎం.శ్రీ రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల భాష ఉపాధ్యాయుడిగా, జిల్లా వనరుల వ్యక్తిగా, ఆంగ్ల భాష ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన ఎంపిక జిల్లాకు గర్వకారణమని విద్యావర్గాలు పేర్కొన్నాయి.ఈ శిక్షణలో అక్షరాస్యత, భాషా వికాసం, ఆంగ్ల భాష బోధనా వ్యూహాలు, అభ్యసన ఫలితాల ఆధారిత బోధన, విద్యార్థి కేంద్రిత అభ్యాసం, సాంకేతికత వినియోగం, వినూత్న బోధనా పద్ధతులు వంటి అంశాలపై సమగ్ర శిక్షణ అందించనున్నారు. ఈ శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలు రాష్ట్రంలో ఆంగ్ల భాష బోధన నాణ్యతను మరింత మెరుగుపరచడానికి ఉపయోగపడతాయని జగదీశ్వర్ ఆశాభావం వ్యక్తం చేశారు.శిక్షణ అనంతరం నేర్చుకున్న అంశాలపై ప్రాజెక్టు నివేదికను జిల్లా విద్యాశాఖాధికారి ద్వారా రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి సంచాలకులకు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే శిక్షణలో పొందిన జ్ఞానం, నైపుణ్యాలు, సృజనాత్మక బోధనా విధానాలను రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఆదేశాల మేరకు ఉపాధ్యాయులకు విస్తృతంగా అందించి అమలు చేసే దిశగా కృషి చేస్తానని చెప్పారు.ఈ శిక్షణకు ఎంపిక చేసిన రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి సంచాలకుడు గాజర్ల రమేష్, ఆంగ్ల భాష విభాగం శిక్షణల ఇన్‌చార్జి ఆర్. మంగారెడ్డికి జగదీశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు.జాతీయ స్థాయి శిక్షణకు జగదీశ్వర్ ఎంపిక కావడంపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద, జిల్లా విద్యా పర్యవేక్షణ అధికారి డాక్టర్ పి.ఎం. షేక్, పదవీ విరమణ పొందిన కరీంనగర్ ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కళాశాల ఆంగ్ల భాషా శిక్షణ కేంద్రం మాజీ ఇన్‌చార్జి చెరుకు ప్రద్యుమ్న కుమార్, ఆంగ్ల భాష ఉపాధ్యాయుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. నాగరాజు, కార్యవర్గ సభ్యులు కనుకయ్య వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సత్యప్రకాశ్ రావు, ఇందిర, రజనీ వందనతో పాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండల విద్యాధికారులు, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

## సింగరేణి సహకారంతో నాలుగు కూడలిలో లైట్లు ఏర్పాటు





- కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్

రామగిరి (పెద్దపల్లి జిల్లా) జులై 25 అక్షరం న్యూస్:

సెంటినరీకాలనీ లోని సి-2 క్వార్టర్లలో పలు చౌరస్తాలలో హైమస్ లైట్ల బిగింపు ప్రారంభం అయింది. సి-2 క్వార్టర్లలోని పాత ఆంధ్రాబ్యాంక్ చౌరస్తాలో, నర్సరీ చౌరస్తాలో, సి-2 ఆఖరి క్వార్టర్లలోని రెండు చౌరస్తాలో లైట్లు బిగించాలని జీఎం సుంకర మధుసూదన్ కు గతంలో రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు వినతిపత్రం అందించారు. జీఎం సుంకర మధుసూదన్ ఆదేశాలతో ఆర్జీ-2 వర్క్ షాప్ ఇంచార్జి ఎర్రం వెంకటరామిరెడ్డి ఈ లైట్లు అందించారు. దీనితో ఈ లైటింగ్ స్తంభాలను సెంటినరీ కాలనీ ఎలక్ట్రికల్ సూపర్వైజర్ సంపత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు తో పాటు ఉపసర్పంచ్ బాద్రపు ప్రవళిక-ప్రశాంత్, వార్డ్ సభ్యులు బత్తుల రాజమణి-రమేష్, జుట్టు యశోద, బత్తిని ప్రశాంత్, పున్నం మణితేజ, అల్లి రమేష్, సెక్రటరీ గంగుల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలు సహకరించాలి...





- ▪మహంకాళి స్వామి

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రజలు సహకరించాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి కోరారు. వార్డు సందర్శనలో భాగంగా శనివారం తెల్లవారుఝామున పదవ డివిజన్ రామ్ నగర్ లో పర్యటించారు . ఈ సందర్భంగా 2 ఎ ఇంక్ లైన్ మోరీ వద్ద కాలువ పూడిక తొలగింపు పనులతో తో పాటు ప్రక్కనే ఉన్న ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించే పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వీధులలో రహదారి అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించారు . రామాలయం వెనుక రోడ్డు మధ్యలో మురుగు నీరు నిలిచిపోయిన అండర్ గ్రౌండ్ డ్రై నేజ్ శుభ్రం చేయించారు. మురుగు నీరు ఎక్కడా నిలిచిపోకుండా సాఫీ గా ప్రవహించేలా కాలువలన్నిటినీ శుభ్రం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడానికి నగర పాలక సంస్థ చేస్తున్న ప్రయత్నంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. చెత్తను బహిరంగ ప్రదేశాలలో పడవేసి జరిమానా ల బారిన పడవద్దని సూచించారు . నెలకు కేవలం రూ 50/- చెల్లిస్తే ఇంటి ముందుకు వచ్చే స్వచ్ఛ ఆటో కు చెత్త ఇవ్వాలని అన్నారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ ఈ వర్షా కాలంలో అంటువ్యాధుల వ్యాప్తి పట్ల ప్రజలు ప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇంటి ఆవరణ తో పాటు ఇంటి బయట కూడా నీరు నిలువ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అన్ని డివిజన్ లలో ప్రత్యేక శ్రద్ధతో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని అన్నారు.ఆ తరువాత మధ్యాహ్నం సమయంలో 2,32,33,34 మరియు 49 వ డివిజన్ లలో మేయర్ పలు వీధులను సందర్శించారు. రోడ్లు, కాలువలపై ఆక్రమణలు, అక్రమ కట్టడాలు తొలగించవల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అవసరమున్న చోట వెంటనే యు జి డి నిర్మించి సి సి రోడ్లు వేయవలసిందిగా ఆదేశించారు. అలాగే రాజేష్ థియేటర్ వద్ద రోడ్డు వెడల్పు ,జశీక్షన్ అభివృద్ధి చేయడానికి వీలుగా ఎలక్ట్రికల్ లైన్స్ , ట్రాన్స్ ఫార్మర్ షిఫ్ట్ చేయించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. మిలిపోయిన రోడ్డు ప్యాచ్ వర్క్ కూడా పూర్తి చేయాలని ఆదేశించారు . ఈ కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్లు అడ్డాల గట్టయ్య , వెంగళ బాపు , తోట మమత, మెరుగు భూ లక్ష్మీ , స్వప్న ప్రియ నాయకులు విజయ్ , కుమార్ , అభిషేక్ , భరత్ ,సాగి సంతోష్ రావు , నగర పాలక సంస్థ టి పి ఓ నవీన్ , ఎ ఇ అన్వేష్ , మీర్ తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల హక్కుల పరిరక్షణకు ఏఐటీయూసీ పోరాటం కొనసాగుతుంది జడ శ్రీనివాస్




సూర్యాపేట /నేరేడుచర్ల, జూలై 25: అక్షరం న్యూస్
సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు ఏఐటీయూసీ అండగా ఉంటుందని ఏఐటీయూసీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. ఆగస్టు 1న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రితిక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న ఏఐటీయూసీ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం నేరేడుచర్ల మండల కేంద్రంలో మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని కార్మికులు రక్షణలేని ఉపాధి, కనీస వేతనాల లేమి, అధిక పని ఒత్తిడి వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కార్మికులు శతాబ్దకాల పోరాటంతో సాధించుకున్న హక్కులను బలహీనపరిచే విధంగా కార్మిక చట్టాల్లో మార్పులు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తున్నారని విమర్శించారు. మేడే స్ఫూర్తితో సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానానికి బదులుగా 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టే పరిస్థితులు నెలకొన్నాయని, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు, భద్రత కూడా తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా మహాసభలకు సుమారు 400 మంది ప్రతినిధులు హాజరై కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, ఏఐటీయూసీ ప్రాంతీయ సహాయ కార్యదర్శి ముత్యాల భాస్కర్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఎస్.కే. రఫీ, ఎస్.కే. సలీం, అనంతు వెంకన్న, ఎస్.కే. జానీ పాషా, ఎస్.కే. నాగులు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నిడిగొండ సబ్ స్టేషన్ లో 33 కేవీ ఇంటర్ లింక్ లైన్ ప్రారంభం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 25: విద్యుత్తు వినియోగదారులకు నిరంతర నాణ్యమైన విద్యుత్తు సరఫరా అందించేంద కు చేపడుతున్న మౌలిక సదుపాయాల బలోపేతంలో భాగంగా 33 కేవీ జనగామ ఫీడర్ ట్యాపింగ్ పాయింట్ నుండి 33/11 కేవీ నిడిగొండ సబ్–స్టేషన్ వరకు నిర్మించిన 33 కేవీ ఇంటర్‌ంక్ లైన్ ను టీజీఎన్పీడీసీఎల్ డైరెక్టర్(ఆపరేషన్స్) టి.మధ సూదన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు వ్యవస్థను మరింత మెరుగుపర్చడంతో పాటు వినియోగదారులకు ఎలాంటి అంతరాయం కలుగకుండా విద్యుత్తు అందించేందుకు సంస్థ తగిన ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. ఈ నూతన ఇంటర్ లింక్ లైన్ ద్వారా రఘునాథపల్లి 33/11 కేవీ సబ్ స్టేషన్ నుంచి సరఫరాలో అంతరాయం ఏర్పడిన సందర్భాల్లో 132/33 కేవీ జనగామ సబ్ స్టేషన్ ద్వారా నిడిగొండ 33/11 కేవీ సబ్ స్టేషన్ ప్రత్యామ్నాయ విద్యుత్తు సరఫరా అందే అవకాశం ఏర్పడిందని తెలిపారు. నిర్వహణ పనులు. అత్యవసర పరిస్థితులు, సాంకేతిక లోపాల సమయంలో ప్రత్యామ్నాయ మార్గంలో విద్యుత్తు సరఫరా కొనసాగించగలిగే సామర్థ్యం ఇంటర్ లింక్ లైన్ ద్వారా లభిస్తుందని, జనగామపట్టణంతో పాటు పరిసర ప్రాంతాల వినియోగదారులకు మరింత స్థిరమైన, నాణ్యమైన నిరంతర విద్యుత్తు సరఫరా అం దడంతో పాటు విద్యుత్తు అంతరాయాల వ్యవధి గణనీయంగా తగ్గనుందని తెలిపారు. కార్యక్రమంలో జనగామ ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ చెరుకు సంపత్ రెడ్డి, జనగామ ఏడిఈ ఎ.స్వామిరెడ్డి, రఘునాథపల్లి ఏడిఈ ఆపరేషన్ టి.రమేష్, ఏఈ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ చేస్తున్న పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డికి ఘన సన్మానం





జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: సింగరేణి రామగుండం ఏరియా–1 పర్సనల్ విభాగంలో పర్సనల్ మేనేజర్‌గా విశిష్ట సేవలు అందించి ఈ నెల పదవీ విరమణ పొందుతున్న ముప్పిడి రవీందర్ రెడ్డిని శనివారం అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, కార్మిక సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. జీడీకే--2, 2ఎ గని అధికారులు, ఉద్యోగులు, కార్మికులు శాలువాతో సత్కరించి, సంస్థ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు రామచంద్రరావు శాలువా కప్పి జ్ఞాపిక అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమం, కార్మిక--యాజమాన్య సంబంధాల మెరుగుదల, సేవా నియమాల అమలు, సమస్యల పరిష్కారంలో ముప్పిడి రవీందర్ రెడ్డి సమర్థవంతంగా పనిచేసి అందరి అభిమానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, పారదర్శకత పాటిస్తూ సహోద్యోగులకు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆయురారోగ్యాలతో సంతోషకరమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. సన్మానానికి స్పందించిన ముప్పిడి రవీందర్ రెడ్డి తన సేవా కాలంలో సహకరించిన సింగరేణి యాజమాన్యం, అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, కార్మిక సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. రమేష్ బాబు (స్టాట్యూటరీ మేనేజర్), ఎజ్జగిరి శివయ్య (మైన్ మేనేజర్), డి. గణేష్ (వెల్ఫేర్ ఆఫీసర్), దొంత వెంకటేశ్వర్లు (సేఫ్టీ ఆఫీసర్), ఎం.డి. సల్మాన్ ఖాన్ (సెక్షన్ ఇన్‌చార్జ్), ఆర్. దామోదర్ (సర్వే ఆఫీసర్), పర్సనల్ విభాగం కార్యాలయ సూపరింటెండెంట్ దేవాచారి, అన్వేష్, క్లరికల్ సిబ్బందితో పాటు అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ హైదరాబాద్ లో ఉంటే ఇక్కడి సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయి

- **బిబిఎస్. వీరయ్య, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు.**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ శ్రీ

సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖనిలో ని ప్రభుత్వ హాస్పిటల్ సందర్శనలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య పాల్గొన్నారు. హాస్పటల్లో వివిధ వార్డులు సందర్శించి, అనంతరం ఆర్.ఎం. ఇన్చార్జి కృపా బాయ్ మేడం ని కలిసి హాస్పిటల్ లోని సమస్యలు, మౌలిక సదుపాయాలు, శానిటేషన్, సెక్యూరిటీ, పెషేంట్ కేర్ కార్మికుల సమస్యలు చర్చించారు. అనంతరం ఎస్. వీరయ్య మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ మేడం గారు హైదరాబాదులో ఉంటే ఇక్కడి సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయన్ని ప్రశ్నించారు. సుమారు 3 జిల్లాలనుండి రోజుకు సుమారు 1500 మంది పైచిలుకు పెషేంట్లు ఇక్కడి హాస్పిటల్ కు వస్తున్నారు. వీరికి సరైన వసతులు లేవు అంతేకాదు కనీసం బాత్ రూములు లేవు అన్నారు. వీరికి బాత్ రూముల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు. అసలే సింగరేణి ప్రాంతం దుమ్ము దూలి తో ఉంటుంది కిడ్నీ లపై ప్రభావం పడుతుంది

ఈ సమస్య పరిష్కరించడానికి కిడ్నీ డాక్టర్ లేకపోవడం చాలా విచారకరం అన్నారు. ఎం.ఆర్.ఐ. కూడా లేదన్నారు వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. 250 మంది డాక్టర్ లు ఉండాల్సిన ఈ హాస్పిటల్ లో 100 మంది డాక్టర్ లు అవసరం ఉందని అన్నారు. ఇంత మంది డాక్టర్ ల కొరత ఉంటే రోగులకు మెరుగైన వైద్యం ఎలా అందుతుందని అన్నారు.

అంతే కాదు హాస్పిటల్ ఉన్నత ధికారులు 13 మందికి కేవలం 5 మంది మాత్రమే ఉన్నారని అన్నారు. వెంటనే వీటన్నిటిని భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. దీంతో పాటు 350 మంది నర్సులకు ఒక్కటే బాత్ రూం ఉండడం, ఫ్లోర్ కు ఒక చిన్న రెస్ట్ రూం అందులో ఒక్క బెడ్ మాత్రమే ఉండడం చాలా బాధాకరం అన్నారు. వెంటనే వీరి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. లిఫ్ట్ పనిచేయకపోవడం వల్ల పెషేంట్లను రెండవ, మూడవ ఫ్లోర్ లకు తీసుకుళ్లడం ఇబ్బందిగా ఉందని వెంటనే లిఫ్ట్ ను రిపేర్ చేయించాలని అన్నారు. లిఫ్ట్ పక్కనే ఫ్రిజ్ ఉంది దానికి నీటి సప్లై, కరెంట్ సప్లై లేదని అడిగాను పాడాయిందని దాన్ని కూడా రిపేర్ చేయించి రోగులకు అందుబాటులోకి తేవాలని అన్నారు.



అదే విదంగా పెషేంట్ కేర్, శానిటరీ వర్కర్స్, సెక్యూరిటీ వారికీ 15 రోజులకు ఒకసారి డ్యూటీలు మార్చుతున్నారని ఇది సరైన పద్ధతి కాదని వీరందరికి వారం వారం డ్యూటీలు మార్చాలని, అదేవిదంగా 2,3 నెలలకు ఒకసారి జీతాలు ఇస్తున్నారు ఈ పద్ధతి మారాలని నెల నెల క్రమం తప్పకుండ జీతాలు ఇవ్వాలని అన్నారు. దాంతోపాటు ఇంకా మ్యాన్ పవర్ పెంచాలని అన్నారు

ఏ.ఎన్.సి. స్కానింగ్

దగ్గర మంచినీళ్ళ సదుపాయం లేకపోవడం వళ్ళ పెషేంట్లు బయటికి పోయింది మంచినీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి వస్తుందని మంచి నీటి సదుపాయం కల్పించాలని అన్నారు.

హాస్పిటల్ లో మందుల కొరత తీవ్రంగా ఉందని సగం మందులు బయట కొనాల్సి వస్తుందని అన్నారు. రోగులకు సరిపడు విదంగా మందుల కొరత లేకుండా చూడాలని అన్నారు.

అదే విదంగా రోగుల సహాయకుల స్థలంను డంపింగ్ యార్డ్ చేసారని అక్కడ చెత్త చెదారం తోపాటు విరిగిపోయిన బెడ్ లు, కుర్చీలు వేశారని దీనివల్ల రోగుల కోసం వచ్చిన సహాయకులు ఎక్కడ ఉండాలని ప్రశ్నించారు.

వార్డులల్లో బాత్ రూములు సరిగ్గా లేవని, నీళ్లు రావడం లేదని, బాత్ రూములను డస్ట్ బిన్ లు లాగా మార్చారని దీనివల్ల పెషేంట్ లకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

హాస్పిటల్ లోని మూడు అంతస్థులు బిల్డింగ్ మొత్తం లేకేజి కావడం వల్ల హాస్పిటల్ ఆవరణలో మురికి నీరు చేరి ఈగలు, దోమలు చేరి, దుర్వాసనతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. హాస్పిటల్ వెనుక వైపు ఆరు బాత్ రూములు కట్టించి వాటికీ తాళాలు వేసి నెలలు గడుస్తున్నా వాటిని ఓపెన్ చేయడం లేదని, వాడడం లేదని అన్నారు.

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రాష్ట్రం అంతా బాగుందని చెపుతున్నారు.

తన ఇల్లు, తన ఆఫీస్ చుట్టు పక్కల బాగుంటే సరిపోదని అన్నారు. పేదలు వచ్చే ప్రభుత్వ హాస్పిటల్ లో సరైన సదుపాయాలు, మౌలిక వసతులు, సరిపడు వైద్యులు, మందులు ఉండేలా చెర్యలు తీసుకుని పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని లేని పక్షంలో ఆందోళనలకు సిద్ధం అవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ. ముత్యం రావు,వేల్పులకుమారస్వామి,ఎం. రామాచారి, సీనియర్ నాయకులుటి. రాజారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎన్.బిక్షపతి, ఎం.శ్రీనివాస్, జి.జ్యోతి, శైలజ, నాయకులు శివరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు కోహెన్స్ సేవలు అభినందనీయం...

- **జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్...**

సూర్యాపేట టౌన్ జూలై 25:(అక్షరం న్యూస్ )
ప్రభుత్వ పాఠశాలలకు కోహెన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ సి ఎస్ ఆర్ సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,లో కోహెన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ సీఎస్ఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు డిజిటల్ విద్య, నైపుణ్యాభివృద్ధి కూడా ఎంతో అవసరమని అన్నారు. భవిష్యత్తులో పోటీ ప్రపంచానికి తగిన విధంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల అంకితభావం వల్ల ఈ విద్యా సంవత్సరంలో ఒక్క ఈ పాఠశాలలోనే 120 మంది కొత్త విద్యార్థులు చేరగా, జిల్లా వ్యాప్తంగా సుమారు 10 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని తెలిపారు. త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని కూడా అమలు చే య ం న ం న్న ట ్ల వెల్లడించారు. విద్యార్థులు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, బయట ఆహారం తినకుండా ఇంటి భోజనం లేదా పాఠశాలలో అందించే పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉండటంతో పాటు చదువులోనూ రాణించగలరని అన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ నిధుల నుంచి జడ్పీ బాలుర పాఠశాల అభివృద్ధికి రూ.10 లక్షలు కేటాయిస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. ఈ సందర్భంగా కోహెన్స్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ సి ఎస్ ఆర్ ఆధ్వర్యంలో కుడ కుడ జడ్పీ హైస్కూల్, చివ్వేంల సోషల్ వెల్ఫేర్ పాఠశాల, పెన్పహాడ్



జెడ్పిహెచ్ఎస్, ఆత్మకూరు ఎస్ జెడ్పిహెచ్ఎస్, యండ్లపల్లి జెడ్పిహెచ్ఎస్ తదితర పాఠశాలలకు 50 లక్షల వ్యాయంతో కంప్యూటర్ ల్యాబ్ లను అందించారు. ఈ కార్యక్రమంలో డీఈవో అశోక్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ,ఎంఈవో శేషగాని శ్రీనివాస్, కోహెన్స్ యూనిట్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ జూలై 25/ అక్షరం న్యూస్ –:

ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మందమర్రి మార్కెట్ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో శనివారం మొక్కల నాటకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవా మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ వంతుగా కనీసం ఒక మొక్కను నాటి, వాటిని సంరక్షించాలని కోరారు. కరోనా మహమ్మారి సమయంలో ప్రజలు ఎదుర్కొన్న అనేక విపత్తులు పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేశాయని అన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం తమ సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజ్‌కుమార్, జిల్లా కార్యదర్శి సంజీవ్, మండల అధ్యక్షుడు సకినాల శంకర్, జావీద్ పాషా, పృథ్వి, దిలీప్, కుమారస్వామి, పప్పు వినోద్, అరం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థుల సంబరాలు

- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా జెన్ జి విజయం.
- యువజన నాయకుడు రాయబారపు కిరణ్.



మంచిర్యాల జిల్లా/మందమర్రి/ అక్షరం న్యూస్/ జులై 25–:

నీట్ పరీక్షా వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థి ఉద్యమ శక్తికి నిదర్శనమని విద్యార్థుల హక్కుల కోసం పోరాడితే ఫలితం తప్పక ఉంటుందని మరోసారి రుజువైందనీ యువజన కాంగ్రెస్ నాయకుడు రాయబారపు కిరణ్ అన్నారు. జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో కలిసి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ పాల్గొని, యువత విద్యార్థుల హక్కుల కోసం ముందుండాలని పిలుపునిచ్చారు. స్టూడెంట్ పవర్ అంటే ఏమిటో నేడు బీజేపీకి తెలిసిందన్నారు. తెలంగాణ యువజన కాంగ్రెస్ విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను స్వాగతిస్తూ మందమర్రి అంబేద్కర్ చౌక్ లో గల రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సంబరాలు నిర్వహించారు.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మహంత్ అర్జున్, మండల కార్యదర్శి బియ్యపు రవి కిరణ్, మాజీ చెన్నూరు నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ వడ్లూరి సునీల్ కుమార్, మీడియా కమ్యూనికేషన్ ఇంచార్జ్ చిప్పకుర్తి శశిధర్, పానుగంటి లక్ష్మణ్, తౌసిఫ్, సాత్విక్, ఒజ్జ గణేష్, సాయికిరణ్, ప్రదీప్, రేగుంట కిరణ్, మేర్గు సతీష్, రిత్విక్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాలలో త్రాగునీటి సమస్య రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి ఎమ్మెల్యే



ఓదెల పెద్దపల్లి జులై 25 అక్షరం న్యూస్

సూపర్ ఎలీనివో ప్రభావం తీవ్రంగా ఉందని ప్రస్తుతం పరిస్థితిలో నెలకొనే పరిస్థితి ఏర్పడుతున్నాయని అందువల్ల మండలంలోని ప్రతి గ్రామంలో తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సూచించారు మానేరు పరివాహక ప్రాంత గ్రామాలను మానేటి నుండి ఎప్పటికప్పుడు నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించి గ్రామాలకు త్రాగునీరు అందించే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తాగునీటి సమస్యకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు కార్యక్రమంలో తహసిల్దార్ వనజ ఎంపీడీవో అనిల్ రెడ్డి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారుల

### సీఐటీయూ పోరాటాలకు ఆకర్షితులై

## జీడీకే-11 ఇంక్లైన్‌లో యువ కార్మికుల భారీ చేరిక






జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: సింగరేణిలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ నిరంతరం పోరాడుతూ విజయాలు సాధిస్తోందని, అందుకే యువ కార్మికులు పెద్ద ఎత్తున సంఘంలో చేరుతున్నారని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. వీరయ్య అన్నారు. శనివారం జీడీకే-11 ఇంక్లైన్ పిట్ కమిటీ సమావేశం జంగపల్లి మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ, కార్మిక వ్యతిరేక విధానాలపై సీఐటీయూ ఎప్పటికప్పుడు కార్మికుల్లో చైతన్యం కల్పిస్తూ వారి హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాలు చేపడుతోందన్నారు. పోరాటాల ద్వారానే కార్మికుల హక్కులను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్‌లను ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు చేస్తోందని, కార్మికులను బలహీనపరిచే కార్మిక చట్టాలను అమలు చేయాలని చూస్తోందని విమర్శించారు. ఈ విధానాలను ఐక్యంగా ఎదుర్కొని కార్మిక హక్కులను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం వెంకటేష్ ఆధ్వర్యంలో సీఐటీయూలో చేరిన యువ కార్మికులకు సంఘం కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. సంఘంలో చేరిన వారిలో మహేందర్ రెడ్డి, శ్రీకాంత్, తిరుపతి, వెంకటేష్, సాయికిరణ్, సతీష్ చంద్ర, కిషోర్, అరుణ్ కుమార్ తదితరులు ఉన్నారు.కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు, రాష్ట్ర నాయకులు ఆసరి మహేష్, మెండె శ్రీనివాస్, జెల్ల గజేంద్ర, జంగపల్లి మల్లేష్, వెంకటేశ్వర్లు, నంది నారాయణ, పెద్దపల్లి శశికిరణ్, ఈ సాగర్, విప్రో, వెంకటేష్, ముల్కల శ్రీకాంత్, ఆరెపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 1500 మొక్కలతో పచ్చదనానికి శ్రీకారం చుట్టిన జిల్లా పోలీస్ శాఖ





అక్షరం న్యూస్ । సూర్యాపేట టౌన్ , జూలై 25: పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతలో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఐఏఎస్, జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు సిబ్బంది ఏకకాలంలో 1500 మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ చెట్ల పెంపకం పర్యావరణ సమతుల్యతకు, వర్షాల పెరుగుదలకు దోహదపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని మహావృక్షాలుగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సామాజిక కార్యక్రమాల్లో పోలీసు శాఖ చురుకుగా పాల్గొనడం అభినందనీయమన్నారు. ఎల్-నినో ప్రభావంతో వర్షపాతం తగ్గుతున్న నేపథ్యంలో తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై రైతులు దృష్టి సారించాలని సూచించారు.జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంతో పాటు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోనూ మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను కూడా కొనసాగిస్తున్నామని చెప్పారు. చెట్ల పెంపకం వల్ల వాతావరణ పరిస్థితులు మెరుగుపడి మంచి వర్షపాతం నమోదవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి మంజు భార్గవి, డీఎస్పీలు ప్రసన్న కుమార్, రవి, నరసింహాచారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డీఏఆర్బీ ఇన్స్పెక్టర్ మగ్దూం అలీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, జానయ్య, సీఐలు రాజశేఖర్, వెంకటయ్య, ఆర్ఎస్ఐలు సురేష్, ఎం. అశోక్, సాయిరాం, రాజశేఖర్, కె. అశోక్, అన్వర్, అఖిల్, ఎస్ఐలు యాదవేందర్, మహేష్, మౌనికతో పాటు పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రజాస్వామ్య విజయం..

- ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
- విద్యార్థి శక్తి ముందు నిరంకుశత్వం లొంగాల్సిందేనని ఉద్ఘాటన..
- లక్షలాది మంది భవిష్యత్తుతో ఆడుకున్న కేంద్రానికి చెంపపెట్టు..

ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ జూలై 25 (అక్షరం న్యూస్)

ఖమ్మం:కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ప్రజాస్వామ్యానికి దక్కిన గొప్ప విజయమని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థి శక్తి ముందు నిరంకుశత్వం తప్పకుండా లొంగాల్సిందేనని ఆయన తేల్చిచెప్పారు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు, భవిష్యత్తుతో ఆడుకున్న కార్పొరేట్-కాషాయ సర్కారుకు ఈ పరిణామం ఒక బలమైన చెంపపెట్టు అని ఆయన విమర్శించారు. ఈ సువర్ణాక్షర విజయం దేశవ్యాప్తంగా ఉన్న పోరాట శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపిందని పేర్కొంటూ శనివారం సాయంత్రం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

### తొలినుంచీ గళమెత్తిన రాహుల్ గాంధీ ..



గత పార్లమెంట్ సమావేశాల్లోనే నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర చర్చ జరగాలని లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గట్టిగా డిమాండ్ చేసినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం మాత్రం ఎలాంటి తప్పు జరగనట్లుగా అహంభావంతో వ్యవహరించిందని ఎంపీ రఘురాం రెడ్డి మండిపడ్డారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తీవ్ర ఆందోళనలు చేపట్టినా, రాహుల్ గాంధీ స్వయంగా ప్రధానమంత్రి నివాసం ముందు ధర్నా నిర్వహించినా... కేంద్ర ప్రభుత్వం విద్యార్థులు, ప్రతిపక్షాలు, ప్రజల డిమాండ్లను ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. ఎట్టకేలకు విద్యార్థులు, రాహుల్ గాంధీ సంయుక్త పోరాటాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం, నరేంద్ర మోదీ తొలిసారిగా దిగివచ్చి రాజీనామాను స్వీకరించాల్సి వచ్చిందని ఆయన గుర్తుచేశారు.

### కేవలం రాజీనామాతో సరిపోదు.. సమగ్ర చర్చ జరగాలి

కేవలం కేంద్ర మంత్రి రాజీనామాతో ఈ సమస్యకు పూర్తి పరిష్కారం లభించదని, దీనిపై పార్లమెంట్‌లో లోతుగా చర్చ జరగాలని ఎంపీ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పేపర్ లీకేజీ ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, జాతీయ స్థాయి పోటీ పరీక్షలన్నింటినీ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇకనైనా అహంభావాన్ని వీడి ప్రతిపక్ష పార్టీలకు, ప్రజల ఆకాంక్షలకు సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని రఘురాం రెడ్డి హితవు పలికారు.

## మృతి చెందిన చిన్నబాలు కుటుంబానికి అభయాంజనేయ సహకార పొదుపు ఆర్థిక సహాయం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జులై 25 : మండలంలో ని మంగళిబండ తండాకు చెందిన గుగులోతు చిన్నబాలు మృతి చెందడంతో ఆయన కుటుంబానికి శ్రీ అభయాంజనేయ సహకార పొదుపు సంస్థ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఈసందర్భంగా సంస్థ అధ్యక్షుడు ఆలేటి సురేందర్ రెడ్డి చేతుల మీదుగా మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

ఈకార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి ఆలేటి యాదవ రెడ్డి, కుంకీస్ బాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గుగులోతు రామచందర్, మోతీలాల్, బానోతు చేరాలు, ఎండి మాజీతో పాటు సహకార సంఘం సభ్యులు పాల్గొని మృతుడి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని సంస్థ ప్రతినిధులు హామీ ఇచ్చారు.

## ఈనెల 27 నుండి పెరుగనున్న టోల్ చార్జీలు

జనగామ జిల్లా/ రఘునాథ పల్లి /( అక్షరం న్యూస్) జూలై 25 : నేషనల్ హైవేలోని టోల్ చార్జీలుస్వల్పంగా పెరగనున్నాయి. ఈమేరకుఎన్ఎహెచ్ఐ,కోమల్ల టోల్ మేనేజర్ వెంకట్ తెలిపారు. పెరిగిన ధరలు రేపుఅర్ధరాత్రి అంటే ఈ నెల 27 తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. గతంతో పోలిస్తే రేపటి నుండి రూ.5 పెరగనున్నాయి.ఇప్పటివరకు కార్లకు సింగిల్ ట్రిప్రూ.125, రిటర్న్ జర్నీ రూ.185గా ఉన్న చార్జీలు రూ.5 మేర్ పెరిగి సింగల్ ట్రిప్ రూ.130, రిటర్న్ జర్నీ రూ. 190 కానుంది. ఇదే స్థాయిలోమిగతాకమర్షియల్ వాహనాల చార్జీలు కూడా పెరగనున్నాయి. అన్ని రకాలవాహనదారులు పెరగనున్న రేట్లును గమనించి టోల్ యాజమాన్యం తో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.పాత,కొత్త రేట్ల జాబితాను ఆయన ఈ సందర్భంగావిడుదల చేశారు. అయితే జనగామ ఆర్టీఏ పరిధిలోని వాహనదారులు కన్సిషన్ పాసులను తీసుకొని రూ.50శాతం సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని కోరారు

## వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వైరా ఏసిపి సారంగపాణి



ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ జూలై 25 (అక్షరం న్యూస్) వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పుట్టినరోజు పురస్కరించుకుని వైరా ఏసిపి సారంగపాణి, సీఐ వెంకటప్రసాద్, ఎస్సైలు పుష్పల రామారావు, సూరజ్ లుశనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ ను కలిసి పుష్పగుచ్చం అందజేసి,కేక్ కట్ చేసి, ఎమ్మెల్యేకు ఏసీపీ సారంగపాణి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# సంఘటన్ సృజన్ అభియాన్ తొలి రోజు సమావేశం





జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 25 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ : కర్ణాటక రాష్ట్రంలోని విజయనగర జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో తొలి రోజు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పరిశీలకుడు, తెలంగాణ ప్రభుత్వ ప్రోటోకాల్, ప్రజా సంబంధాల సలహాదారు హార్కర వేణుగోపాల్ రావు హోసాపేట శాసనసభ నియోజకవర్గ పరిధిలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత బలోపేతం, బూత్ స్థాయి కమిటీల నిర్మాణం, సభ్యత్వ నమోదు విస్తరణ, నాయకులు--కార్యకర్తల మధ్య సమన్వయం, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే స్థానిక రాజకీయ పరిస్థితులను సమీక్షించి, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన సూచనలు, మార్గనిర్దేశం చేశారు.సమావేశంలో విజయనగర జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సిరాజ్ షేక్, నగర, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్, జాతీయ విద్యార్థి సంఘం, మహిళా కాంగ్రెస్, వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లికేజి వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ఆగం అయింది





- విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయం
- దేశంలోని ప్రతీ ఒక్కరికీ బీజేపీ వైఖరి ఏంటో అర్థం అయింది
- ప్రజా స్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలి
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూలై 25 :

నీట్ పేపర్ లికేజిపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు, యువత చేపట్టిన దీక్షకు సంఘీభావంగా జనగామ జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు చేపట్టిన కొవ్వొత్తుల ర్యాలీలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూదేశంలో నరేంద్ర మోడీ ప్రధానిగా ఉన్న ఈ 12ఏళ్లలో అనేక పరీక్షల ప్రశ్న పత్రాలు లీక్ అయ్యి కోట్లాది మంది విద్యార్థుల తీవ్రంగా నష్టపోయారని అన్నారు. అసమర్థుల వాళ్లే దేశంలో ప్రశ్న పత్రాలు లీక్ అ వు తు న్నా య ని ఆరోపించారు. ఒక్క నీట్ పేపర్ లికేజి వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ఆగం అయిందని మండిపడ్డారు. నీట్ పేపర్ లీక్ కు కారణం అయినా వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, యువత సంఘటితం అయి డిమాండ్ చేస్తే మోడీ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. విద్యార్థుల దీక్షకు కాంగ్రెస్ పార్టీ మద్దతు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని వెల్లడించారు. ఒకపక్క ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద లక్షలాది మంది విద్యార్థుల దీక్ష మరో పక్క కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ప్రధాని ఇంటి ముట్టడి వల్ల బీజేపీ పార్టీ నాయకులు రోడ్లపై తిరగలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రధాని మోడీ విద్యార్థులకు, రాహుల్ గాంధీ కి బయపడి గత్యంతరం లేకనే కేంద్ర విద్యా శాఖ మంత్రి దర్మేంద్ర ప్రధాన్ తో రాజీనామా చేయించారాని స్పష్టం చేశారు. ఇది విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయం అని అన్నారు. మాకు ఎదురు లేదు అని విర్రవిగే ప్రధాని మోడీకి, బీజేపీ పార్టీకి ప్రజలు గట్టి దెబ్బ కొట్టారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎంతటి నియంతలైన ప్రజా ఆగ్రహానికి తల వంచాల్సిందే అన్నారు. దేశంలోని ప్రతీ ఒక్కరికీ బిజిపి వైఖరి ఏంటో అర్థం అయిందని తెలిపారు. కులం పేరుతొ, మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతూ అభివృద్ధిని, ప్రజలను పట్టించుకోని బీజేపీ ప్రభుత్వానికి విద్యార్థులు, యువత సరైన గుణపాఠం చెప్పారని అన్నారు. అహంకారపూరిత మతతత్వ ధోరణి అవలంబించే ఏ పాలకులకైనా ఇదే గతి పడుతుందని చెప్పారు. ప్రజాస్వామిక వాదులు, లౌకికవాదులు సంఘటితం అయి అప్రజాస్వామిక విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రజా స్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, జిల్లా కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమం చేసిన ప్రభుత్వ విప్





ఓదెల పెద్దపల్లి జులై 25 అక్షరం న్యూస్

ఓదెల నూతన తహసిల్దార్ కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం మండలంలో 46 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు దాదాపు 46 లక్షల 30 వేల 360 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు స్థానిక తహసీల్దార్ బానోత్ వనజ తో కలిసి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ రెడ్డి మండల పార్టీ నాయకులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సర్పంచుల ఫోరం అధ్యక్షులు పిట్టల రవికుమార్ ముదిరాజ్ ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రెడ్డి రజనీకాంత్ ఆళ్ల సుమన్ రెడ్డి . ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య ఓదెలసర్పంచ్ సతీష్ కనికి రెడ్డి తోపాటు మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మరియువివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు.

## విద్యాశాఖ మంత్రి రాజీనామా ఒక్కటే సరిపోదు..

- దేశ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి...
- జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను



ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ జూలై 25 (అక్షరం న్యూస్)

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ద్వారా లక్షలాది మంది విద్యార్థులు ఎదుర్కొన్న అన్యాయానికి న్యాయం జరిగినట్లు కాదని, ఇది కేవలం బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని జిల్లా కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీను తీవ్రంగా విమర్శించారు.దేశ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన బాధ్యత కలిగిన కేంద్ర ప్రభుత్వం వరుసగా పరీక్షా పత్రాల లీకేజీలు, నియామకాలలో అవకతవకలు, విద్యార్థుల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరితో దేశ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ ప్రతిష్ఠ దెబ్బతింటే దేశ భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడుతుందని పేర్కొన్నారు.ఒక మంత్రి రాజీనామా చేస్తే సరిపోదని, ఇంతటి అవకతవకలు కేంద్ర కేబినెట్‌కు, ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి తెలియకుండా జరిగాయా అనే అనుమానాలు దేశ ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని అన్నారు. అందువల్ల ఈ వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు తమ హక్కుల కోసం శాంతియుతంగా ఆందోళనలు చేపట్టినప్పుడు వారిపై కేంద్ర ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అన్నారు. విద్యార్థుల ఆశయాలను అణచివేయడం, వారి భవిష్యత్తుతో చెలగాటమాడడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు.విద్యాశాఖ మంత్రి రాజీనామాతో దేశ ప్రజల్లో విద్యాశాఖలోనే కాకుండా కేంద్ర ప్రభుత్వంలోని ఇతర శాఖల్లో కూడా ఇలాంటి అవకతవకలు జరిగాయా అనే అనుమానాలు మరింత బలపడుతున్నాయని పరికపల్లి శ్రీను అన్నారు. కేంద్ర ప్రభుత్వ పాలనలో స్కాములు, లీకులు, పరిపాలనా వైఫల్యాలు వరుసగా వెలుగుచూస్తున్నాయని విమర్శించారు.ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రజాస్వామ్యబద్ధంగా దేశ ప్రజలంతా చైతన్యవంతులై ప్రజా ప్రయోజనాల కోసం ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## మార్కండేయ స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి పూజలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూలై 25: మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ఆషాఢ శుద్ధ తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి దుడుక యాదగిరి, మార్కండేయ స్వామికి అలంకరణ చేసి పంచామృత అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులుకర్మికొండ వెంకటేశ్వర్లు, చింతకింది బిక్షపతి, గుండ కృష్ణమూర్తి, అంబటి బాలరాజు, రాజేందర్, చింతకింది కృష్ణమూర్తి, సత్యనారయణ, మధుసూదన్, రమేష్. చింతకింది యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో అభివృద్ధి పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్

ఓదెల జులై 25 అక్షరం న్యూస్



ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి పనులను శనివారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పరిశీలించారు ఆలయం చుట్టూ నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తిచేసి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని అధికారులను ఆదేశించారు ఆలయ అభివృద్ధి చేసేందుకు నా చాయ శక్తులు అభివృద్ధి చేస్తానని ఇంకా అనేక నిధులతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో

చైర్మన్ చీకట్ల మొండయ్య డైరెక్టర్లు కట్కూరు సమ్మిరెడ్డి తీర్థాల రాజారాం ఈరవేణి రవి ముదిరాజ్ నాయకులు ఆకుల మహేందర్ మాజీ సర్పంచ్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పిట్టల రవికుమార్ ముదిరాజ్ గోపు నారాయణరెడ్డి. గుండేటి ఐలయ్య మరియు కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఉపసర్పంచ్ నాయకులు మండల పార్టీ నాయకులు తో పాటు ఆలయ అధికారులు పాల్గొన్నారు.



## నూతన తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ తో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్





ఓదెల పెద్దపల్లి జులై 25అక్షరం న్యూస్

ఓదెలలో నూతన తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కలిసి ప్రారంభించారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా పాలనాధికారి కోయా శ్రీహర్ష మాట్లాడుతూత్వరలో ఓదెలలో నూతన కోర్టు భవనం నిర్మాణంభూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా దశలవారీగా భూ పునఃసర్వ చేయడం జరుగుతుందని భూ సమస్యలు పరిష్కారం కావాలంటే 1937 సంవత్సరం ప్రకారం భూ సమస్య పరిష్కారం అయ్యే విధంగా ఈ సర్వే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని మా అధికారులు గ్రామాలకు వస్తే తప్పకుండా వారికి సహకరిస్తే భూ సమస్య పరిష్కారం అవుతాయని మొదట గ్రామాలలో గ్రామ సరిహద్దులు నిర్ణయం చేసిన తర్వాత మళ్లీ సర్వే నెంబర్లు రీ సర్వే చేయడం జరుగుతుందని ఒక నెంబరు పరిష్కారం అయ్యేందుకు అనేక దఫాలుగా అనేక కార్యక్రమాలు చేపట్టి సమస్యలపై లోతుగా పరిశీలన చేసి ఎవరైతే అర్జీదారున్నారో వారికి తగిన సమయం ఇచ్చిన తర్వాతనే అబూ సమస్య పరిష్కారం అయ్యే విధంగా అన్ని చర్యలు తీసుకోవడానికి ఆస్కారం ఉందని తెలియజేశారు తప్పకుండా ప్రతి ఒక్కరు మా అధికారులకు సహకరించి భూమి రి సర్వే కార్యక్రమం విజయవంతం అయ్యేవిధంగా అందరూ సహకరించాలని అన్నారు అదేవిధంగా రైతులు దీర్ఘకాలికమైన వరి పంటలు వేసి నష్టపోకూడదని ఎందుకంటే శాస్త్రవేత్తలు చెబుతున్నారు ఏలినినో ప్రభావం వల్ల రైతులు ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడిందని ప్రతి రైతు దీన్ని గమనించి అంతర్ పంటలు కంది పెసర తదితర పంటలు వేసుకొని రైతులు లాభం అచ్చే విధంగా చేయాలి తప్ప వరి నాటు వేసి నష్టపోకూడదు అని తెలిపారు అనంతరం ప్రభుత్వ విప్‌మాట్లాడుతూ నూతన తహసిల్దార్ కార్యాలయంరూ.75 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈరోజు ఒక పండుగ రోజు అని పేర్కొన్నారుకాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాణ్యమైన రెవెన్యూ సేవలు అందుతున్నాయని అన్నారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ మన జిల్లా విద్యావ్యవస్థ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని ఇటీవలే గవర్నర్, ముఖ్యమంత్రి తో అవార్డు పొందినందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను అభినందించారు. కొద్ది నెలల క్రితం శ్రీరాంపూర్‌లో నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించామని, నేడు ఓదెల తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా ఓదెల మండలంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఓదెలలో కోర్టు మంజూరైందని, త్వరలోనే నూతన కోర్టు భవన నిర్మాణాన్ని కూడా చేపడతామని చెప్పారు.

డబుల్ రోడ్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, పోత్కపల్లి నుంచి కాల్వ శ్రీరాంపూర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయిందని తెలిపారు. గత ఏడాది శ్రీరాంపూర్, ఓదెల మండలాల టెయిల్ ఎండ్ ప్రాంతాలకు కూడా సాగునీరు అందించగలిగామని చెప్పారు. గత సీజన్‌లో అధిక వర్షాలు కురిసిన సమయంలో రానున్న సూపర్ ఎల్‌నినో పరిస్థితులను ముందుగానే అంచనా వేసి చెరువులను నింపాలని అధికారులకు సూచించామని, ఆ సమయంలో తీసుకున్న చర్యల వల్లే ప్రస్తుతం ఈ మండలాల్లో కొంత మేర నీరు అందుబాటులో ఉందన్నారు.

ఇటీవల కురిసిన వర్షాలను చూసి నీటి సమస్య ఉండదనే అపోహలో రైతులు ఉండవద్దని సూచించారు. ఒక ఎకరం వరి సాగుకు వినియోగించే నీటితో నాలుగు ఎకరాల్లో కందులు, మొక్కజొన్న, చిరుధాన్యాలు, పొద్దుతిరుగుడు, కూరగాయలు, ఆయిల్‌పామ్ వంటి పంటలను సాగు చేయవచ్చని వివరించారు. కందులకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉందని, నాలుగు నెలల్లోనే పంట చేతికి వచ్చి క్వింటాల్‌కు సుమారు రూ.10 వేల వరకు ధర లభిస్తోందన్నారు. ఆగస్టు నెలలో నువ్వుల సాగు కూడా చేపట్టవచ్చని, వాటికి క్వింటాల్‌కు సుమారు రూ.9 వేల వరకు మార్కెట్ ధర లభిస్తోందని తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా సూపర్ ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉందని, ప్రస్తుతం అత్యంత క్లిష్ట పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన పంటలనే సాగు చేయాలని, వారి సూచనలు పాటించకుండా అధిక నీటి అవసరమయ్యే పంటలు సాగు చేస్తే రానున్న రోజుల్లో నీటి కొరత కారణంగా పంటలను కాపాడుకోవడం రైతులకు చాలా కష్టమవుతుందని హెచ్చరించారు.

కాళేశ్వరం నీళ్లు పెద్దపెల్లి జిల్లాకు. వస్తే

తహసిల్దార్ కార్యాలయం నుండి మల్లికార్జున స్వామి టెంపుల్ వరకు ముక్కు భూమికి రాకుతానని సంచలన వ్యాఖ్యలు చేసిన ప్రభుత్వ విప్‌కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి పెద్దపల్లి జిల్లాకు వస్తే తహసిల్దార్ కార్యాలయం నుండి మల్లికార్జున స్వామి టెంపుల్ వరకు ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు ఇప్పుడున్న పరిస్థితులలో కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి వంద ఎకరాలకు కూడా సాగునీరు వచ్చే పరిస్థితి లేదన్నారు. కొందరు చేసే తప్పుడు ప్రచారాలను నమ్మి రైతులు మోసపోవద్దని సూచించారు. ప్రతి రోజూ మంచి వర్షాలు కురవాలని దేవుడిని ప్రార్థిస్తున్నామని, ప్రతి రైతు పరిస్థితులను అర్థం చేసుకుని జాగ్రత్తగా పంటల ఎంపిక చేసుకోవాలని కోరారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటలకు మార్కెట్లో మంచి ధరలు లభించే అవకాశముందని తెలిపారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, ప్రతి ఎకరానికి రూ.6 వేల రైతు భరోసా అందిస్తున్నామని, ఇటీవల తొమ్మిది రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. వరి కొనుగోళ్లలో క్వింటాల్‌కు రూ.500 బోనస్ కూడా ప్రభుత్వం అందిస్తోందని గుర్తు చేశారు.


. గత రెండేళ్లలో ఓదెల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.5.5 కోట్ల నిధులు వెచ్చించామని తెలిపారు. గతంలో పాఠశాలల్లో ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు కూడా లేని పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల లలో మౌలిక వసతులు గణనీయంగా మెరుగుపడ్డాయని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీరాములు, తహసిల్దార్ వనజ, ఎం.పీ.డీ.వో అనిల్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు, మరియు పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్ లు మరియు మార్కెట్, సింగిల్ విండో చైర్మన్లు మరియు డైరెక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,కూర మల్ల రెడ్డి,అల్ల సుమన్ రెడ్డి ,చికట్ల మండయ్య,కంకిరెడ్డి సతీష్,రెడ్డి రజింకాంత్, చింతరెడ్డి విజేందర్ రెడ్డి, గోపు నారాయణ రెడ్డి, ఆకుల మహేందర్, నాగపూరి రవి, పుప్పాల శెంకర్,పడ్లలా రాజు,కంకణాల భాస్కర్ రెడ్డి,ఊరగొండ వినయ్ చొప్పరి రాజయ్య చిట్ల రాము, ఆవుల ప్రసాద్, మంగ శ్రీనివాస్ రెడ్డి, బొంగోని శ్రీనివాస్,బోధకుంట శెంకర్,కంకయ్య, నిమ్మ నాయక్, చింతమ స్వామి,నోముల సాగర్ గట్టు, ఐలయ్య యాదవ్, రాకేష్ సంతోష్, వీరయ్య, వెంకన్న, అరుణ్,రెడ్డి,నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సాయినగర్‌లో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

- 29న శ్రీ దత్తసాయి ఆలయంలో ప్రత్యేక పూజలు.. పల్లకీసేవ శోభాయాత్ర.. మహా అన్నదానం..



ఎ ్ ా న ు వ ు ర ొ ం డ ్ జిల్లా/భీమదేవరపల్లి/జూలై25/అక్షరం న్యూస్:–

హనుమకొండ జిల్లాభీమదేవరపల్లి మండలంలోని సాయినగర్ గ్రామంలో గల శ్రీ దత్తసాయి ఆలయ క్షేత్రంలో గురుపౌర్ణమి మహోత్సవాలను ఈ నెల 29న బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్ట్ కమిటీ, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ సచ్చిదానంద సమర్థ సద్గురు సాయినాథ్ మహరాజ్ వారికి ప్రత్యేక పూజలు, అ భి ేష కా ల ు నిర్వహించనున్నారు.




ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు కాకడ హారతి, 6 గంటలకు గణపతి పూజ, 6.30 గంటలకు పుణ్యాహవాచనం, 7 గంటలకు స్వామివారికి ఫలపంచామృత అభిషేకం, 7.30 గంటలకు వస్త్రాలంకరణ, 8 గంటలకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి, 1 గంటకు మహా అన్నదానం నిర్వహించనున్నారు.

సాయంత్రం 5 గంటలకు సంధ్యా హారతి, 6 గంటలకు శ్రీ సాయినాథుని పల్లకీసేవ, శోభాయాత్ర నిర్వహించనున్నారు. రాత్రి 9 గంటలకు శేజా హారతి 10 గంటలకు సాయినాథ ఏకనామ పారాయణం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాయినాథుని కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు కొండ్ర కోటేశ్వరాచార్యులు, ఆలయ ట్రస్ట్ చైర్మన్ బండారి రత్నాకర్, ప్రధాన కార్యదర్శి మ్యాకల వెంకన్న,(సర్పంచ్) ట్రస్ట్ కమిటీ ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. మహోత్సవ కార్యక్రమానికి భక్తులు ధన, వస్తు రూపాల్లో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సర్వేజనా సుఖినోభవంతు అంటూ అందరికీ ఆహ్వానం పలికారు.

## రేపు ఐదు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై25/అక్షరం న్యూస్:-



ములకనూరు 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని ముల్కనూర్, భీమదేవరపల్లి, కొత్తపల్లి, కొప్పూరు, మాణిక్యాపూర్ గ్రామాల్లో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ లక్ష్మణ్ నాయక్ తెలిపారు. నిర్వహణ పనుల నేపథ్యంలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

## కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని ఎండగట్టాలి

- 27న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముట్టడిని జయప్రదం చేయాలి
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు




జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూలై 25: ప్రజల ఆకాంక్షలను పట్టించుకోకుండా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మొండి వైఖరిని ఎండగట్టాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలో రెండు రోజుల పాటు జరిగిన సీపీఐ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీ నివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలవె మైందని, అహంకారపూరిత నిర్ణయాలతో దేశాన్ని తప్పుదారి పట్టిస్తూ ప్రజల గొంతుకను అణచివేయాలని చూస్తున్న బీజేపీ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ప్రతి ఒక్కరూ తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనుసరిస్తున్న దూరదృష్టి లేని విధానాలు, తప్పుడు ప్రాధాన్యతల వల్లనే దేశంలో నిరుద్యోగం, ధరలు విపరీతంగా పెరిగాయని విమర్శిచేచారు. ఢిల్లీలో విద్యార్థుల ఉద్యమానికి సంఘీభావంగా, శాంతియుత విద్యార్థి అందోళనపై క్రూరమైన అణచివేతకు నిరసనగా సీపీఐ దేశ వ్యాప్త అందోళన నిర్వహించనున్నట్లు. అందులో భాగంగా ఈ నెల 27న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఆగస్టు 6 నుండి 14 వరకు ప్రత్యేకంగా పలు నియోజకవర్గాల్లో పాదయాత్రలు నిర్వహించనున్నట్లు, సెప్టెంబరు 1న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు వెల్లడించారు. శ్రేణులన్ని సమన్వయంతో ఈ కార్యక్రమాలను విజయవంతం చేసి బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని పిలుపు నిచ్చారు.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో వామపక్షాలు మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సి. హెచ్.రాజారెడ్డి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, మండల కార్యదర్శి కావటి యాదగిరి,పాతూరు సుగుణమ్మ, ఆకుల శ్రీనివాస్, చప్పరి సోమయ్య, రావుల సదానందం, సిహెచ్.మ ల్లేషం, తోట రమేష్, ఎండి.నూర్మిష, వడ్లకొండ సుధాకర్, కందుకూరి మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

## దేశ విద్యార్థి లోకం సాధించిన చారిత్రాత్మక విజయం : లోడి మహేష్ గౌడ్




యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 25 / : నీట్ పరీక్షలో జరిగిన అవినీతి, ప్రశ్నా పత్రాల లీకేజీలకు వ్యతిరేకం గా దేశవ్యాప్తం గా విద్యార్థులు, యువత చేపట్టిన ఉద్యమం కేంద్ర ప్రభుత్వాన్ని స్పందించేలా చేసింది. కేంద్ర విద్య శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ఇది విద్యార్థుల ఐక్యతకు, యువశక్తికి నిదర్శనం అని ఆత్మకూరు (ఎం) ఎన్.ఎస్.యు.ఐ ఆధ్యక్షులు లోడి మహేష్ గౌడ్ అన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. దేశ విద్యా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి, పారదర్శకమైన పరీక్షల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి ఆయన అన్నారు.ఈ ఉద్యమానికి అండగా నిలిచిన ప్రతిపక్ష నాయకులు

రాహుల్ గాంధీ కి, అలాగే ఉద్యమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి, యువకుడికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు...

# 2015లోనే వరంగల్ అర్బన్ ఎలా వచ్చింది?






- ముల్కనూర్ పంచాయతీ అనుమతులపై మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు సంచలన ఆరోపణలు..
- పంచాయతీకి దరఖాస్తే రాకపోతే అనుమతి పత్రం ఎలా జారీ చేశారు?
- రికార్డుల్లో మార్పుల్లేకుండానే భూమి విక్రయం ఎలా జరిగింది?
- సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి..

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూలై 25/అక్షరం న్యూస్:-

నూతన జిల్లాల ఏర్పాటు 2016లో జరిగితే.. అంతకు ఏడాది ముందే 2015లో ముల్కనూర్ గ్రామపంచాయతీకి సంబంధించిన అనుమతి పత్రంలో వరంగల్ అర్బన్ అనే పేరు ఎలా వచ్చింది? పంచాయతీకి దరఖాస్తు రాకుండానే అనుమతి పత్రం జారీ చేశారా? అసలు ఆ పత్రం ఎవరి ఆధారంగా, ఏ నిబంధనల ప్రకారం జారీ అయింది? అంటూ ముల్కనూర్ మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు అధికారులను నిలదీశారు.

అధికారుల నిర్లక్ష్యమా.. విధి నిర్వహణలో లోపమా.. లేక రికార్డుల విషయంలో మరేదైనా జరిగిందా అనే అనుమానాలు తలెత్తుతున్నాయని ఆయన అన్నారు. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే సమగ్ర ప్రత్యేక విచారణ చేపట్టి రికార్డులను స్వాధీనం చేసుకుని వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు.

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొలుగూరి రాజు మాట్లాడారు.

### జిల్లా ఏర్పాటుకు ముందే అర్బన్ ముద్ర ఎలా?

2016లో అప్పటి ప్రభుత్వం నూతన జిల్లాలను ఏర్పాటు చేసిందని రాజు గుర్తుచేశారు. అయితే 2015లోనే దాదాపు 12--13 నెలల ముందుగానే ముల్కనూర్ గ్రామపంచాయతీకి సంబంధించిన అనుమతి పత్రంలో వరంగల్ అర్బన్ గా పేర్కొంటూ అనుమతి జారీ చేసినట్లు కనిపిస్తోందని ఆరోపించారు.

నూతన జిల్లా ఏర్పాటుకు ముందే ఆ పేరుతో పత్రం ఎలా వచ్చింది? ఆ సమయంలో వరంగల్ అర్బన్ పేరును ఉపయోగించాల్సిన అధికారిక అవసరం ఏమిటి? పత్రాన్ని జారీ చేసిన అధికారి ఎవరు? ఏ ఫైల్ ఆధారంగా అనుమతి ఇచ్చారు? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### పంచాయతీకి దరఖాస్తే రాకపోతే అనుమతి ఎవరు ఇచ్చారు?

2013 నుంచి 2018 వరకు ముల్కనూర్ గ్రామపంచాయతీలో గృహ నిర్మాణ అనుమతులకు సంబంధించిన రికార్డులను సమాచార హక్కు చట్టం ద్వారా పరిశీలించినట్లు రాజు తెలిపారు.

2015లో కేవలం రెండు నూతన గృహ నిర్మాణాలకు మాత్రమే దరఖాస్తులు వచ్చినట్లు రికార్డుల్లో ఉందని వివాదాస్పదంగా మారిన అనుమతికి సంబంధించి మాత్రం ముల్కనూర్ గ్రామపంచాయతీకి ఎలాంటి దరఖాస్తు రాలేదని పత్రాలు వెల్లడిస్తున్నాయని ఆయన ఆరోపించారు.

మరి పంచాయతీకి దరఖాస్తు రాకుండానే అనుమతి పత్రం ఎలా పుట్టుకొచ్చింది? అది నిజమైన పత్రమా? ఎవరు జారీ చేశారు? ఎవరి సంతకం ఉంది? ఏ రికార్డు ఆధారంగా జారీ చేశారు? అంటూ రాజు ప్రశ్నించారు.

తన వద్ద ఉన్న సమాచార హక్కు చట్టం ద్వారా పొందిన మూడు పత్రాలను మీడియా ముందు ప్రదర్శించి ఈ వ్యవహారంపై అధికారులు ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాలని కోరారు.

### అనుమతి పత్రంతో భూమి విక్రయం జరిగిందా?

మాడుగుల లక్ష్మి, భర్త కొమురయ్య పేరుతో ఉన్న స్థలానికి సంబంధించి 2015లో పొందినట్లు చెబుతున్న అనుమతి పత్రాన్ని ఆధారంగా చేసుకుని భూమిని మరొకరికి విక్రయించినట్లు రాజు ఆరోపించారు. అనంతరం ముల్కనూర్‌కు చెందిన మారపెల్లి సునీత, జాన్ కుమార్తె పేరుతో రిజిస్ట్రేషన్ జరిగినట్లు పేర్కొన్నారు.

అనుమతి పత్రం ఆధారంగా భూమి విక్రయం జరిగితే.. ఆ పత్రం చెల్లుబాటు అవుతుందా? దానిని జారీ చేసే ముందు అధికారులు భూమి హక్కులు పంచాయతీ రికార్డులు రెవెన్యూ వివరాలను పరిశీలించారా? అనే అంశాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

### పాసుపుస్తకంలో ఎకరం 3 గుంటలు ఇంకా ఎలా?

మరోవైపు సంబంధిత సర్వే నంబర్లలో భూమి రిజిస్ట్రేషన్ జరిగినట్లు చెబుతున్నప్పటికీ గత రెండేళ్లుగా రికార్డుల్లో మార్పులు చేయకుండా పాస్‌బుక్‌లో ఎకరం 3 గుంటల భూమి ఇప్పటికీ కొనసాగుతుండటం ఎలా సాధ్యమైందని రాజు ప్రశ్నించారు.భూమి రిజిస్ట్రేషన్ వివరాలు పంచాయతీ అనుమతులు రెవెన్యూ రికార్డులు పాస్‌బుక్ వివరాలను ఒకదానితో ఒకటి సరిపోల్చి చూడాలని కోరారు. రికార్డుల్లో వ్యత్యాసాలు ఉంటే అవి ఎలా వచ్చాయి? వాటికి బాధ్యులు ఎవరు? అనే విషయాలను తేల్చాలని డిమాండ్ చేశారు.



### రికార్డులు మాట్లాడాలి.. నిజాలు బయటకు రావాలి..

2015లోనే వరంగల్ అర్బన్ పేరుతో అనుమతి పత్రం ఎలా వచ్చింది? పంచాయతీకి దరఖాస్తే రాకపోతే అనుమతి ఎవరు ఇచ్చారు? అనుమతి పత్రం ఆధారంగా భూమి లావాదేవీలు జరిగాయా? రిజిస్ట్రేషన్ జరిగినా పాస్‌బుక్‌లో భూమి విస్తీర్ణం ఎందుకు మారలేదు? వంటి ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని రాజు అన్నారు.

మీడియా ముందు రిజిస్టర్ డాక్యుమెంట్ ధ్రువీకరణ పత్రం 1-బి పత్రాలను చూపిస్తూ ఈ వ్యవహారంలో వాస్తవాలను బయటకు తీసుకురావాలని కోరారు.

అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందా? లేక ఎవరైనా ఉద్దేశపూర్వకంగా నిబంధనలను పక్కన పెట్టారా? అన్న కోణంలో కూడా విచారణ జరగాలని అన్నారు.

### తప్పు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు...

ఈ వ్యవహారాన్ని సాధారణ పంచాయతీ అనుమతుల అంశంగా పరిగణించకుండా భూమి రిజిస్ట్రేషన్ పంచాయతీ అనుమతులు రెవెన్యూ రికార్డులు పాస్‌బుక్ వివరాలను సమగ్రంగా పరిశీలించేలా ప్రత్యేక విచారణ చేపట్టాలని రాజు డిమాండ్ చేశారు.

రికార్డులు తారుమారు చేసినా తప్పుడు పత్రాలు ఉపయోగించినా నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు జారీ చేసినా.. అందుకు బాధ్యులైన అధికారులు సంబంధిత వ్యక్తులు ఎవరైనా సరే చట్టపరమైన చర్యలకు గురిచేయాలని కోరారు.

2015లోనే వరంగల్ అర్బన్ ఎలా వచ్చింది? పంచాయతీకి దరఖాస్తు రాకుండానే అనుమతి పత్రం ఎలా జారీ అయింది? రిజిస్ట్రేషన్ జరిగినా పాస్‌బుక్‌లో భూమి వివరాలు ఎందుకు మారలేదు? ఈ ప్రశ్నలకు అధికారులు స్పష్టమైన సమాధానం చెప్పాలి. రికార్డులే నిజానిజాలను తేల్చాలి అని మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు డిమాండ్ చేశారు.

## ఘనంగా వైరా శాసనసభ్యులు రామ్ దాస్ నాయక్

## జన్మదిన వేడుకలు నిర్వహించిన ఏడో వార్డు కౌన్సిలర్ పణితి సైదులు..





ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ జూలై 25 (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ శాసనసభ్యులు రామదాసు నాయక్ జన్మదిన సందర్భంగా జస్విక నందన వాటర్ సర్వీసింగ్ ఫణితి గిరి వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏడో వార్డు కౌన్సిలర్ ఫణితి సైదులు కేక్ కట్ చేసి కార్యకర్తలు మరియు పార్టీ శ్రేణులకు మిఠాయిలు తినిపించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏడో వార్డు కౌన్సిలర్ ఫణితి సైదులు మాట్లాడుతూ వైరా శా న న న భ్యులు రామదాసు నాయక్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వైరా నియోజకవర్గంలో ఉన్న ప్రజలు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మనసుని గెలుచుకున్నారు. వైరా మున్సిపాలిటీ లో ఎన్నో నిధులు తీసుకోని వచ్చి వైరా మున్సిపాలిటీని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారు. ఇలాంటి నాయకుడు మనకి కావాలి అంటూ పార్టీ కార్యకర్తలు మరియు పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏడో వార్డు కౌన్సిలర్ ఫణితి సైదులు, ఫణితి గిరి, పోటు మధు, పైడిపల్లి శ్రీను, చెరుకూరి శీను, సరిపుడి కోటేశ్వరరావు,ధారా వెంకన్న, ఫణితి నాగర్జున, అక్బర్, బీరెల్లి గురవయ్య, దారా సుధాకర్,ఎస్కే మీరా, బీబా,కాంద్ర శీను, అల్లు బుజ్జిబాబు,అల్లు భూషణం, ఎస్కే లాలు, భాస్కర్,కాంద్ర రాము, అరవింద్, కడలి శ్రీను,వేముల రంగా, రాజేష్ ఆవుల,ధారా అభిషేక్, గుజ్జర్ల పవన్, ఉప్పు రామకృష్ణ,గంధం నేని రామారావు,ఆకుల దుర్గ, తాళ్లూరి మురళి,విజయ్.. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నారపోగు వెంకటేశ్వర్లను అభినందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క..



ఖమ్మం జిల్లా/ తల్లాడ టౌన్ జూలై 25( అక్షరం న్యూస్)
టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియామకమైన ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన నారపోగు వెంకటేశ్వర్లును రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అభినందించారు. రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియామకమైన సందర్భంగా శనివారం ఖమ్మంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆయన పుష్పగుచ్చం అందించి శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లను ఉప ముఖ్యమంత్రి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని, ఎస్సీల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్, వైరా మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కాపా సుధాకర్, సీనియర్ నాయకులు కాపా అప్పయ్య, కాపా రామారావు, తదితరులు ఉన్నారు.

## కట్ల సంతోష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు..

- 3 వేల మందికి అన్నదానం..
- ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షలు..



ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ జూలై 25 (అక్షరం న్యూస్)
వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు శనివారం వైరా పట్టణంలో అపూర్వ ఉత్సాహం మధ్య ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో వేలాది మంది కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యాలయానికి చేరుకున్న రాందాస్ నాయక్‌కు కట్ల సంతోష్, చెరుకూరి కిరణ్ భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక రింగ్ రోడ్డు నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు జైజైధ్వానాలు చేస్తూ, టపాసులు పేలుస్తూ, పూలవర్షం కురిపిస్తూ ఎమ్మెల్యేను ఊరేగింపుగా తీసుకెళ్లారు. జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా



ఏర్పాటు చేసిన వేదికపై ఎమ్మెల్యేతో కేక్ కట్ చేయించి సంబరాలు జరిపారు. జన్మదిన వేడుకల్లో భాగంగా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సుడా చైర్మన్ పువ్వాల దుర్గాప్రసాద్, మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బోర్రా రాజశేఖర్, పీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు , మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ తో కలిసి ప్రారంభించారు. సుమారు మూడు వేల మంది ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనం చేశారు. జన్మదినాన్ని సేవా కార్యక్రమంతో ముడిపెట్టడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా కట్ల సంతోష్ మాట్లాడుతూ, వైరా నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం, సాగునీరు, సంక్షేమ పథకాల అమలుకు కోట్లాది రూపాయల నిధులను తీసుకువచ్చి అభివృద్ధి పనులను వేగవంతం చేశారని పేర్కొన్నారు. ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, తనపై ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు చూపుతున్న ప్రేమాభిమానాలు జీవితాంతం మరువలేనివని అన్నారు. తనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా వైరా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల సహకారంతో మరింత బాధ్యతగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ రంగారావు, చెరుకూరి కిరణ్, పమ్మి అశోక్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, తాటిపూడి సర్పంచ్ జవ్వాజి అశ్విని, ఖానాపురం సర్పంచ్ బాలాజీ, కౌన్సిలర్లు మోరు శ్రీకాంత్, ధిరావత్ వెంకటేశ్వర్లు, గోరుంట్ల శ్రీదేవి, బత్తుల సుమతి, నాయకులు గుమ్మ రోశయ్య, రాయల రాము, జవాజి నాగరాజు, మచ్చ బుజ్జి, కట్ల నాగరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు చలపతి, సురేందర్, పూర్ణయ్య, ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన, సత్వర వైద్య సేవలు అందించాలి...





- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ఆసుపత్రుల్లో అవసరమైన మందుల నిల్వలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి..
- ల్యాబ్ పరీక్షల నివేదికలు త్వరితగతిన అందించి రోగులకు సమయానికి చికిత్స అందించాలి..
- రఘునాథపాలెం మండలం మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ జూలై 25 (అక్షరం న్యూస్)
ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించేందుకు అధికారులు, వైద్యులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగేలా సేవల నాణ్యతను మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. శనివారం రఘునాథపాలెం మండలంలోని మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, ల్యాబ్ సేవలు, మెడికల్ వార్డులు, రోగుల సంవాదంతో పాటు ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు.

క్యాజువాలిటీ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు మందులు, పరీక్షలు, చికిత్సలు సకాలంలో అందుతున్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. ఆసుపత్రిలోని ఔషధ నిల్వల గదిని పరిశీలించిన కలెక్టర్, అత్యవసర మందులతో పాటు సాధారణంగా వినియోగించే అన్ని రకాల మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా పటిష్టమైన నిల్వల నిర్వహణ చేపట్టాలని సూచించారు. మందుల కొరత కారణంగా ఒక్క రోగి కూడా ఇబ్బంది పడకుండా ముందస్తు ప్రణాళికతో స్టాక్ ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ల్యాబ్ పరీక్షలు, డయాగ్నస్టిక్ హబ్ సేవలను సమర్థవంతంగా వినియోగించి రోగులకు అవసరమైన పరీక్షల ఫలితాలను వీలైనంత త్వరగా అందించాలని ఆదేశించారు. పరీక్షల నివేదికలు ఆలస్యమైతే చికిత్స కూడా ఆలస్యమవుతుందని, అందువల్ల సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రోగులకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు ఒకే చోట అందేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి తావివ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రమైన వాతావరణం, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, రోగులు కూర్చునే ఏర్పాట్లు, మౌళిక సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు నమ్మకమైన ఆరోగ్య సేవల కేంద్రాలుగా మారాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి ప్రత్యేక వైద్య విభాగానికి సంబంధించిన సేవలు, వైద్యుల అందుబాటు రోజులు, పరీక్షల వివరాలు, చికిత్స విధానాలు, మందుల నిల్వల సమాచారం ఆసుపత్రి ఆవరణలో స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, ఎంపీడీవో అశోక్ సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.





## ప్రభుత్వ అర్థిక సహాయంతో సొంతింటి కల సాకారం చేసుకోవాలి..





- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలి..
- ప్రతి సోమవారం నిర్మాణ దశకు అనుగుణంగా బిల్లులు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ..
- ఈర్లపూడి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్ జూలై 25 (అక్షరం న్యూస్)
ఈర్లపూడి గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల కు ప్రభుత్వ అర్థిక సహాయాన్ని వినియోగించుకొని త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు.

శనివారం ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఈర్లపూడి గ్రామంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లను ఒక్కొక్కటి గా సందర్శించి, పనుల పురోగతిని ప్రత్యేకంగా పరిశీలించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలు, అవసరాలు తెలుసుకుని పలు సూచనలు చేశారు. లబ్ధిదారులు ఇళ్లు త్వరితగతిన పూర్తయ్యేలా పనులను వేగవంతం చేసేలా అధికారులు సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఈర్లపూడి గ్రామంలో మొదటి విడుతలో 160 ఇండ్లు మంజూరు అయినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 98 ఇండ్లు పూర్తి అయిన్నాయని, 62 ఇండ్లు వివిధ దశలలో నిర్మాణాలు ఉన్నాయని, ఎక్కవ వరకు గోడల నిర్మాణం పూర్తయి, స్లాబ్ దశలో, నిర్మాణం ఉన్నాయని, లబ్ధిదారులకు నిర్మాణంలో ఏలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా పూర్తయిన దశల ప్రకారం ప్రతి సోమవారం బిల్లులను ప్రభుత్వం నేరుగా బ్యాంక్ ఖాతాకు జమచేస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఇండ్లు పూర్తి అయిన తర్వాత మొత్తంగా ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వ అర్థిక సాయం లబ్ధిదారుల ఖాతాలో జమచేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. ఇప్పటికే అర్హులై పునాది స్థాయి వరకు కట్టుకోలేని వారికి మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించామని కలెక్టర్ గుర్తుచేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి జాప్యం లేకుండా రెవెన్యూ, గ్రామపంచాయతీ, హౌసింగ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అవసరమైన నిర్మాణ సామగ్రి, సాంకేతిక సహాయం, బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోనే నిర్మాణాలు పూర్తిచేసి లబ్ధిదారులు తమ సొంతింటిలో గృహప్రవేశం చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ప్రభుత్వం పేదల గృహ కలను సాకారం చేయడంలో అత్యంత ప్రాధాన్యతతో పనిచేస్తోందని, లబ్ధిదారులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యతతో కూడిన శాశ్వత గృహాలను నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఈఈ జగ్గారావు, రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, ఎంపీడీవో అశోక్, ఈర్లపూడి సర్పంచ్ గీతా దేవ్ సింగ్, హౌసింగ్ ఏఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టీజీఎన్‌పీడీసీఎల్ ఉన్నతాధికారులకుపూల మొక్కలు అందించి, కలెక్టరేట్ కు ఆహ్వానించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్..

ఖమ్మం జిల్లా / ఖమ్మం టౌన్ జూలై 25 (అక్షరం న్యూస్)
రైతు డిస్కం, రెడ్ కో వైస్ చైర్మన్ అండ్ ఎండి ముషారఫ్ ఫారూఖి, టిజి ఎన్పిడిసిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి లు ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వారికి ఘన స్వాగతం పలికారు. పర్యావరణ పరిరక్షణ ప్రతిబింబించేలా పూల మొక్కలను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లాలో విద్యుత్ సరఫరా వ్యవస్థ, ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చేపడుతున్న చర్యలు, విద్యుత్ మౌళిక సదుపాయాల బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో శాఖల మధ్య సమన్వయంపై సంక్షిప్తంగా వివరించారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు టీజీఎన్‌పీడీసీఎల్ అందిస్తున్న సహకారాన్ని ఆయన అభినందించారు. ముషారఫ్ ఫారూఖి, కర్నాటి వరుణ్ రెడ్డి లు జిల్లా యంత్రాంగం చేపడుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను, ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలందించేందుకు సంస్థ పూర్తిస్థాయిలో సహకరిస్తుందని పేర్కొన్నారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, వినియోగదారులకు వేగవంతమైన సేవలు అందించడం, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడం సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు.







## పోటీ పరీక్షల పుస్తకాల వితరణ..



- పోటీ పరీక్షలు విజయం సాధించాలి ..
- ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం



ఖమ్మం జిల్లా/ పెనుబల్లి జూలై 25( అక్షరం న్యూస్)

పెనుబల్లి మండల పరిధిలోని టేకులపల్లి మోడల్ స్కూల్ లోని విద్యార్థులకు నీట్.ఇంజనీరింగ్.

సి ఏ లాంటి పోటి పరీక్షల కోసం పాఠశాల లైబ్రరీ కి సుమారు లక్ష విలువైన పుస్తకాలు వితరణ గా అందించటం జరిగింది. టేకులపల్లి లో పుట్టి నేడు ఐ ఎఫ్ ఎస్ లో ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న



సుబ్రహ్మణ్యం పేద విద్యార్థులు కోసం వాళ్ళు పోటీ పరీక్షల్లో విజయం సాధించి జీవితం లో గొప్ప స్థాయిలో ఉండాలని ఆశిస్తూ పుస్తకాలు అందిస్తున్నట్టు తెలిపారు. ఈ పుస్తకాలు సద్వినియోగ పరుచుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో వారి స్నేహితులు. పాఠశాల సిబ్బంది. శ్రీమంతుడు యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## సమన్వయంతోనే పనుల్లో వేగం, పారదర్శకత

- విద్య, వైద్యం, పారిశుధ్యంపై ప్రేత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- ప్రతీ సమస్యకు శాశ్వత పరిస్కారం చూపేందుకు కృషిచేద్దాం.
- సమీక్షసమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం /

కొత్తగూడెం / జూలై 25 / అక్షరం న్యూస్-: వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి పనుల్లో వేగం సాధ్యమవుతుందని కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సూచించారు. కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం మున్సిపల్ కార్పొరేషన్, విద్యుత్, నీటి పారుదల, విద్య, వైద్య, వ్యవసాయ, రెవిన్యూ, రోడ్లు-భవనాలు, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని, విద్య, వైద్యం, పారిశుధ్యం తదితర ప్రజా సమస్యలను అధికారులతో ఆయన క్షుణ్ణంగా చర్చించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. ప్రభుత్వ శాఖల మధ్య సరైన సమన్వయం లేకపోతే పనుల్లో జాప్యం జరిగి సాధారణ ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా పారిశుధ్య లోపం లేకుండా చూడాలని, తాగునీరు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలకు అత్యంత కీలకమైన విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వ బడులు, ఆసుపత్రుల్లో సౌకర్యాలను మెరుగుపరచాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి, వాటి శాశ్వత పరిష్కారానికి అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలని, ప్రజా సమస్యల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కమిషనర్ సుజాత, వివిధ శాఖల అధికారులు జి రంగ స్వామి, నందయ్య, మధుకర్, శ్రీకాంత్, రాజశేఖర్, నాగేంద్ర, శివలాల్, శ్రీనివాస్, విద్యానగర్ ఉప సర్పంచి వాసిరెడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు.

### వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్


## జన్మదినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ప్రారంభం...



- రక్తదాన శిబిరానికి విశేష స్పందన స్పందన..

ఖమ్మం జిల్లా/వైరా టౌన్ జూలై 25 (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆధ్వర్యంలో వైరా శాసనసభ్యులు శ్రీ



మాలోత్ రాందాస్ నాయక్ పుట్టినరోజు పురస్కరించుకుని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నిర్వహించిన మెగా రక్తదాన కార్యక్రమాన్ని సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూరక్తదానం అనేది ప్రాణదానంతో సమానమైన అత్యున్నత మానవతా సేవ అని అన్నారు. ఒక యూనిట్ రక్తం అవసరంలో ఉన్న పలువురి ప్రాణాలను కాపాడగలదని పేర్కొన్నారు. ప్రజాసేవను రాజకీయాలకు అతీతంగా భావిస్తూ, సమాజ సంక్షేమం కోసం నిరంతరం



కృషి చేస్తున్ననాయకుడుఎమ్మెల్యేమాలోత్ రాందాస్ నాయక్అని కొనియాడారు. ఎమ్మెల్యే జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా,సమాజానికిఉపయోగపడే సేవా కార్యక్రమాలతో నిర్వహించడంపట్ల డాక్టర్ మురళీకృష్ణఅభినందించారుఅభినందనీయమని తెలిపారు. యువత పెద్ద సంఖ్యలో రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొని మానవత్వాన్ని చాటాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛంద రక్తదానాన్ని అలవాటుగా మార్చుకుని అవసరమైన





సమయంలో ఇతరుల ప్రాణాలను కాపాడే బాధ్యతను స్వీకరించాలని కోరారు. ముందుగా శాంతినగర్ ఆంజనేయ స్వామి ఆలయంలో డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు ఆధ్వర్యంలో . పూజలు నిర్వహించిన అనంతరం సాయిబాబా మందిరంలో రాందాస్ నాయక్ దంపతులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,



వైద్యులు, డాక్టర్ సెల్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజన నాయకులు, స్వచ్ఛంద రక్తదాతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలి..





- 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి..
- వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ..
- సీపీఎం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలోసర్వే..

ఖమ్మం జిల్లా/తల్లాడ టౌన్ జూలై 25 (అక్షరం న్యూస్)

సీపీఎం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తల్లాడ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రాల్లో

సర్వే నిర్వహించారు.

ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ

తల్లాడ మండలంలో సుమారు 60 వేల మంది జనాభా ఉండగా, మండల విస్తీర్ణం అధికంగా ఉండటంతో ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని అన్నారు. దీంతో

అనేక మంది ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు.

మండలానికి మరో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయాలని, ప్రస్తుతం ఉన్న ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని, 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

సర్వేలో రెండు డాక్టర్ పోస్టులకు గాను ఒక్క డాక్టర్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. అలాగే ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్టు, ఇతర టెక్నికల్, నాన్-టెక్నికల్ పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందడం లేదన్నారు. ప్రతిరోజూ 100 నుంచి 150 మంది వరకు రోగులు ఆసుపత్రికి వస్తున్నప్పటికీ, సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని చెప్పారు. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

అలాగే మధుమేహ రోగులకు అవసరమైన ఇన్సులిన్ కొరత ఉందని, అన్ని రకాల మందులను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తల్లాడలోని ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పోస్టు ఖాళీగా ఉండటంతో ప్రజలకు వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని, వెంటనే వైద్యుడిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సర్వేలో సీపీఎం తల్లాడ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, పులి కృష్ణయ్య, సత్తెనపల్లి నరేష్, రాజబోయిన సైదులు, వంగూరు సుందర్‌రావు, కిషోర్, నరసింహారావు, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా

## కలిసిన13 వ వార్డు కౌన్సిలర్ ముళ్లపాటి విజయలక్ష్మి సీతారాములు



ఖమ్మం జిల్లా/ వైరా టౌన్ జూలై 25 (అక్షరం న్యూస్)

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని వైరా రింగ్ రోడ్డు సెంటర్లో మర్యాదపూర్వకంగా కలసిన వైరా మున్సిపల్ తొలి వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, 13వ వార్డు కౌన్సిలర్ ముళ్ళపాటి విజయలక్ష్మి వారు డిప్యూటీ సీఎంకు



శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## ఏరియా రెస్క్యూ స్టేషన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

- జి.ఎంకు వినతిపత్రం ఇచ్చిన ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్.



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ జూలై 25 / అక్షరం న్యూస్ -:
కొత్తగూడెం ఏరియా మైన్స్ రెస్క్యూ స్టేషన్ ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కరించాలని ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజుకు వినతి పత్రం ఇచ్చిన ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్. రజాక్ మైన్స్ రెస్క్యూ స్టేషన్‌ను సందర్శించి మైన్స్ రెస్క్యూ స్టేషన్ సభ్యులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు తెలుసుకున్నారు. ప్రధానంగా రెస్క్యూ శిక్షణ కోసం వచ్చే మహిళ ఉద్యోగులకుసరైన వసతి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రత్యేక వసతి గదులు తక్షణమే ఏర్పాటు కోరారు.రెస్క్యూ స్టేషన్ ఆవరణలో మహిళలు , పురుషుల కోసం తగిన మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని , పురుషులకు కూడా సరైన వసతి సౌకర్యాలు లేవని , స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న బ్రిగేడ్ సభ్యులకు ప్రత్యేకంగా ఉండేందుకు గదులు ఏర్పాటు చేయాలని కోరారు. జనరల్ మేనేజర్ శాలెం రాజు సంబంధిత అధికారులకు ఆదేశాలు పంపించి రెస్క్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు అని తెలియజేశారు.

## విద్యార్థుల ఐక్య పోరాట ఫలితమే ధర్మేంద్ర ప్రధాన రాజీనామా

- విద్యార్థుల సుదీర్ఘ పోరాటానికి దిగొచ్చిన ప్రభుత్వం.
- పేపర్ లీకేజీ బాధిత కుటుంబాలకు తగిన పరిహారం ఇవ్వాలి.
- విద్యా వ్యవస్థ ప్రక్షాళనపై పార్లమెంట్‌లో సుదీర్ఘ చర్చ జరగాలి.
- విద్యార్థులపై మోపిన అక్రమ కేసులను ఎత్తివేయాలి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / కొత్తగూడెం / జూలై 25 / అక్షరం న్యూస్ -: నీట్, సీబీఎస్ఈ పరీక్షా పేపర్ల లీకేజీలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థుల ఐక్య పోరాట విజయమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. శనివారం ఆయన ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 49 రోజులుగా విద్యార్థులు నిర్వహించిన మిలిటెంట్ పోరాటాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి పేపర్ లీకేజీ సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, రాజీనామా చేసిన ధర్మేంద్ర ప్రధాన్‌కు మరొక శాఖను కేటాయించవద్దని డిమాండ్ చేశారు. దేశంలో విద్యావ్యవస్థను సమగ్రంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని, దీనిపై పార్లమెంటులో సుదీర్ఘ చర్చ జరగాలని ఆకాంక్షించారు. నీట్ పేపర్ లీకేజీ సంఘటనల వల్ల తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు తక్షణమే రూ. కోటి చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అలాగే విద్యా రక్షణ కోసం, తమ హక్కుల కోసం ఆందోళనలు చేపట్టిన విద్యార్థులపై పోలీసులు బనాయించిన అక్రమ కేసులన్నింటినీ కేంద్ర ప్రభుత్వం భేషరతుగా ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## బిర్లా ఫాండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 25 / : శనివారం రోజు గోపాలపూర్ గ్రామంలో శిపతి శుశిలా అనారోగ్య కారణంగా మృతిచెందడం జరిగింది. ఇట్టి విషయాన్నీ తెలుసుకున్న బిర్లా ఫాండెషన్ చెర్మన్ బిర్లా అనిత అక్క 50 నెస్త్ర బియ్యం అందచేయడం జరిగింది. మా గ్రామం తరుపున ఆలేరు ఎమ్మెల్యే బిర్లా అయిలన్న కు, బిర్లా ఫాండెషన్ చేర్మెన్ అనితక్క కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎస్.కె జంగిర్, దాసరి మహేందర్ , పూజారి నరేందర్ , కనుకుంటా వెంకటేష్ , తిప్రబోయిన వెంకటేష్ తదితరులు పోలొగొన్నారు..

## ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం



కొండాపూర్‌లో పచ్చదనానికి సర్పంచ్ శివరాత్రి లావణ్య జాంగీర్ పిలుపు.

యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 25 / : వన మహోత్సవాన్ని పురస్కరించుకుని తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో శనివారం రోజున ఇంటింటికి తిరిగి మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్ "శివరాత్రి లావణ్య జాంగిర్" ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కల పంపిణీ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు వివిధ రకాల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావణ్య జాంగిర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. చెట్లు పెంచడం ద్వారా స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తుందని, భావితరాలకు పచ్చని ప్రకృతిని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోనె జహంగీర్ , వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, కారోబార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతోనే నాణ్యమైన దిగుబడులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ జూలై 25 / అక్షరం న్యూస్:
ములకలపల్లి మండలంలోని మూకమామిడి పంచాయతీ కార్యాలయంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట డివిజన్ వ్యవసాయ సంచాలకులు రవికుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేపట్టిన రైతులు మూడేళ్ల పాటు ఎకరం విస్తీర్ణంలో ఈ పద్ధతులు పాటించి నాణ్యమైన పంట ఉత్పత్తులు సాధించాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు మట్టి నమూనాల సేకరణ, పరీక్షల ఆవశ్యకతను వివరించారు.ఎల్ నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు తక్కువ నీరు, తక్కువ పంట కాల పరిమితి గల కంది, పెసర, మినుము పంటలను సాగు చేయాలని కేవీకే కోఆర్డినేటర్ భరత్ సూచించారు. ప్రతీ రైతు పట్టా భూమి వివరాలు, నామినీ ఆధార్ కాపీలతో రైతుభీమా రెన్యూవల్ చేసుకోవాలని ఏఈవో రాహుల్ కోరారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ రైతులంతా ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని సర్పంచ్ కోర్స ఆదిలక్ష్మి పేర్కొన్నారు.అనంతరం అధికారులు సమీపంలోని పత్తి, మొక్కజొన్న, ఆయిల్ పామ్ పంట పొలాలను పరిశీలించి, తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రాహుల్, రమేష్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఆషాఢ మాసంలో ఆనందాల ఎరుపు వర్ణం

- డివినో విల్లాలో మహిళల గోరింటాకు పండుగ.



రంగారెడ్డి జిల్లా :శంకర్పల్లి :జులై 25: అక్షరం న్యూస్ -:
తెలుగువారి సంస్కృతిలో ప్రత్యేక స్థానం. ఆషాఢం వచ్చిందంటే... మురిసే గోరింటాకు పల్లె నుంచి పట్నం వరకు ఇళ్లలో పండుగ వాతావరణం కనిపిస్తుంది. విశేషించి, వర్షాకాలం ఆరంభంలో ఆషాఢంలో గోరింటాకు పెట్టుకోవడం తెలుగువారి బహుళ ప్రచారంలో ఉన్న ఒక విశిష్ఠ సాంప్రదాయం. కేవలం ఒక అలంకారంగానే కాకుండా, ఆరోగ్యం, సౌందర్యాల కలయికగా గోరింటాకు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా తెల్లాపూర్ లోని డివినో విల్లాలో మహిళలందరూ ఒక చోటికి చేరి, సంప్రదాయంగా చీరలు కట్టుకొని ముచ్చటగా రెండు చేతులకు గోరింటాకులు పెట్టుకొని మురిసిపోయారు. అనంతరం వారు ఫోన్ లలో సెల్ఫీలు, ఫోటోలు దిగి ముచ్చటపడ్డారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా - దేశ యువత సాధించిన ఘన విజయం

- దేశంలో మహిళలు, యువత పోరాటాలకు ఈ విజయం స్ఫూర్తి.. శ్రీజ్యోతి భీమ్ భరత్.



రంగారెడ్డి జిల్లా :శంకర్పల్లి :జులై 25:అక్షరం న్యూస్ : నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఈ దేశ యువ చైతన్యం సాధించిన ఘన విజయమని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ అన్నారు. దేశంలో మహిళలు, యువత చేస్తున్న పోరాటాలకు ఈ విజయం స్ఫూర్తినిస్తుందని ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే అవినీతి బురదలో నిండా మునిగిపోయిన బీజేపీ కూటమి ప్రభుత్వానికి పతనం మొదలైందని ఆమె అన్నారు. విద్యా వ్యవస్థతో పాటు అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించి, దేశ యువత ఆశలను, ఆశయాలను అధికార మదంతో అణచివేయాలని చూసిన మోడీ నియంతృత్వానికి రోజులు దగ్గర పడ్డాయని శ్రీజ్యోతి భీమ్ భరత్ విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో ఈ దేశ యువత పోరాటాన్ని ఆపబోదని, రాబోయే కాలంలో అన్ని శాఖల మంత్రులు, మోడీతో సహా గద్దె దిగాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు. ఈ దేశ యువత చేస్తున్న పోరాటంలో వారితో పాటు నిలిచి లాఠీ దెబ్బలు తిని, అక్రమ అరెస్టులకు సైతం సిద్ధపడిన కాంగ్రెస్ అధినాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల పోరాట స్ఫూర్తి తమకు ఆదర్శమని తెలిపారు. ఈ సందర్భంగా వెన్నుచూపకుండా మోడీ నియంతృత్వానికి వ్యతిరేకంగా, జాతి, కుల, మత, ప్రాంతీయ భేదాలను తొలగిస్తూ పోరాడి, విజయం సాధించిన ఈ దేశ యువత పోరాట స్ఫూర్తిని శ్రీజ్యోతి భీమ్ భరత్ అభినందించారు.

## మోకిల పోలీసు స్టేషను ఆకస్మిక తనిఖీ చేసిన మొయినాబాద్ ఉప కమిషనర్ యోగేష్ గౌతమ్



రంగారెడ్డి జిల్లా :శంకర్పల్లి :జులై 25:అక్షరం న్యూస్ -: శంకర్పల్లి మండల పరిధి మోకిల పోలీస్ స్టేషన్లో మొయినాబాద్ ఉప పోలీసు కమిషనర్ యోగేష్ గౌతమ్ శనివారం మోకిల పోలీసు స్టేషనును ఆకస్మికంగా తనిఖీ చేశారు.

స్టేషనులోని నమోదు పుస్తకాలు, కేసుల నమోదు, పెండింగులో ఉన్న కేసుల వివరాలు, సిబ్బంది హాజరు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడి దస్త్రాలను పరిశీలించారు.

అదేవిధంగా స్టేషనులో ఏర్పాటు చేసిన క్లోజ్డ్ సర్క్యూట్ కెమెరాల పనితీరు, స్టేషను ఆవరణ పరిశుభ్రత, ప్రజలకు అందుతున్న సేవలు, ఫిర్యాదుల స్వీకరణ విధానంపై ప్రత్యేక దృష్టి సారించారు.

ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, పెండింగులో ఉన్న కేసుల్లో జాప్యం ఉండకూడదని, ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని సిబ్బందికి సూచనలు చేశారు.

ఈ తనిఖీలో వృత్త పరిశీలకులు శ్రీనివాస్ రెడ్డి, ఉప పరిశీలకులు సురేష్ గౌడ్, సాయికృష్ణ, పద్మ తదితరులు ఉప కమిషనరుకు తోడుగా ఉన్నారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయం..!




కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను విద్యార్థులు, యువత విజయమని బీఆర్ఎస్వి(దీ=ాం) రాష్ట్ర నాయకులు నెమ్మాది శ్రావణ్ కుమార్ అన్నారు. ప్రజాస్వామ్యంలో విద్యార్థుల గొంతును అణచివేయాలని చూసిన కేంద్ర ప్రభుత్వానికి ఈ పరిణామం చెంపపెట్టని ఆయన పేర్కొన్నారు. ధర్మేంద్ర రాజీనామాతో గత కొద్ది రోజులుగా విద్యార్థులు చేస్తున్న పోరాటం ఫలించిందని శ్రావణ్ కుమార్ తెలిపారు.ఢీల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ(జపీూ), తెలంగాణలో దీ=ాం ఆందోళనతో పాటు దేశవ్యాప్తంగా విద్యార్థులు చేసిన పోరాటానికి తలొగ్గి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని నెమ్మాది శ్రవణ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యార్థుల నిరసనలను అడ్డుకోవడం, ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడం చివరకు ప్రభుత్వానికే నష్టాన్ని మిగిల్చిందని ఆయన అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడితే దేశ యువత తగిన సమాధానం చెబుతుందని ఈ ఉద్యమ పోరాటం ఒక సందేశం ఇచ్చిందని శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.ప్రధాని మోదీ క్షమాపణలు చెప్పాలని, విద్యార్థులపైన లాఠీఛార్జి, హింసకు పాల్పడిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకువాలని ఆయన డిమాండ్ చేశారు. 'ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా మన దేశ యువత సాధించిన గొప్ప విజయమం. యువతరం కచ్చితంగా ఈ దేశాన్ని మార్చగలరు. మీరు పట్టుబడితే ఏదైనా సాధించగలరు. స్వరం మారుతున్నది నవతరం మారుతున్నది. రాజ్యమా ఉలికిపడు' అంటూ గర్జించిన యువతరానికి వందనం పాదాభివందనం' అని శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణలో కూడా మూడేళ్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో నిరుద్యోగ యువతలో తీవ్రమైనా అసంతృప్తి పెరిగిపోయిందని ఆయన వెల్లడించారు.

# కామన్వెల్త్ గేమ్స్‌పై సైనా నెహ్వాల్ అసంతృప్తి

కామన్వెల్త్ గేమ్స్ నుంచి బ్యాడ్మింటన్ క్రీడను తొలగించడంపై భారత బ్యాడ్మింటన్ దిగ్గజం, లండన్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత సైనా నెహ్వాల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే సమయంలో పి.వి. సింధు మళ్లీ పాత ఫామ్‌ను అందుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూనే, భారత బ్యాడ్మింటన్ భవిష్యత్తు కోసం మరింత మంది యువ ఆటగాళ్లు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. 'న్యూస్18 రైజింగ్ భారత్ ఇండియా సమ్మిట్ (సౌత్ ఎడిషన్)' వేదికగా సైనా నెహ్వాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. కామన్వెల్త్ క్రీడల నుంచి ప్రధాన ఆటలను తీసివేయడంపై సైనా మాట్లాడుతూ: "బ్యాడ్మింటన్, హాకీ, షూటింగ్ వంటి క్రీడల్లో కామన్వెల్త్ గేమ్స్‌లో మనం ఎన్నో స్వర్ణ పతకాలు సాధించాం. ఈసారి ఆ క్రీడలు అక్కడ లేకపోవడం చాలా ఆశ్చర్యంగా ఉంది. 2006 నుండి 2022 వరకు జరిగిన ప్రతి కామన్వెల్త్ క్రీడల్లోనూ మేము పాల్గొన్నాం. ప్రస్తుతం ఆయా ఆటల ప్లేయర్లు ఎలా భావిస్తున్నారో ఊహించుకుంటే బాధగా ఉంది. 2030లో భారత్



మళ్లీ కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇవ్వబోతోంది. అప్పుడు ఈ ఈవెంట్లు మళ్లీ వస్తాయని నమ్ముతున్నాను. కానీ, అంతటి పెద్ద క్రీడలను ఇప్పుడు ఎలా తొలగిస్తారో నాకు అర్థం కావడం లేదు. ఇది తీవ్రంగా నిరాశపరిచే అంశం." అని వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయం వల్ల యువ అథ్లెట్లు మానసికంగా కుంగిపోకూడదని సైనా సూచించారు. "ఆటగాళ్లు ఎప్పుడూ ఆగిపోరు. వారు నిరంతరం శ్రమిస్తూ, రాబోయే టోర్నమెంట్లపై దృష్టి పెట్టాలి. అయితే, యువ క్రీడాకారులకు ఇది చాలా కష్టమైన సమయం. ఒక పెద్ద అంతర్జాతీయ టోర్నమెంట్ చేతిజారిపోయిందని వారు భావిస్తారు. ఉదాహరణకు ఉన్నతికి ఈసారి అవకాశం వచ్చి ఉండేది. అంతర్జాతీయ అనుభవాన్ని గడించడానికి ఇదొక మంచి టోర్నమెంట్, కానీ ఆమె ఆ అవకాశాన్ని కోల్పోతోంది. రాబోయే ఆసియా గేమ్స్‌లో ఆమె ఎలా రాణిస్తుందో చూడాలి." అని పేర్కొన్నారు. ఇటీవల జపాన్‌లో అద్భుత ప్రదర్శనతో తిరిగి పాత ఫామ్‌ను అందుకున్న రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధుపై సైనా ప్రశంసలు కురిపించారు. "గత వారం సింధు ఆడిన తీరు అద్భుతం! చాలా కాలం తర్వాత ఆమె ఎటాకింగ్ గేమ్, కోర్టులో వేగవంతమైన మూవ్‌మెంట్స్‌ను చూశాను. దిగ్గజ క్రీడాకారులను ఎప్పటికీ తక్కువ అంచనా వేయలేం. వారికి ఎంతో అనుభవం ఉంటుంది, తమ భావోద్వేగాలను ఎలా నియంత్రించుకోవాలో బాగా తెలుసు. 2019, 2020 నాటి ప్రదర్శనను మళ్లీ పునరావృతం చేస్తున్నందుకు ఉపశమనం కంటే కూడా ఆమె ఎంతో సంతోషంగా ఉండి ఉంటుంది.

## టీమిండియా వరుస ఓటములపై బీసీసీఐ సమీక్ష..

టీమిండియా వరుస ఓటములపై సమీక్ష నిర్వహించేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సిద్ధమైనట్లు తెలుస్తోంది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌లతో అత్యవసర సమావేశం నిర్వహించి వరుస పరాజయాలకు వివరణ కోరాలనే యోచనలో బీసీసీఐ ఉన్నట్లు సమాచారం. భారత జట్టు పేలవ ప్రద˘ర్శనపై బీసీసీఐ అధికారులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది. జింబాబ్వేతో జరుగుతున్న టీ20 సిరీస్ ముగిసిన వెంటనే ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో ఈ ఉన్నత స్థాయి సమావేశం జరగనుంది. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో భారత్ 6 టీ20లు, రెండు వన్డేల్లో ఓటమిపాలైంది. ఈ ఓటముల వెనుక గల కారణాలను బీసీసీఐ ఆరా తీయనుంది. ఈ సమావేశానికి టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్, తాత్కలిక కోచ్ వీవీఎస్ లక్ష్మణ్, సెలెక్టర్లు, బీసీసీఐ అధికారులు హాజరు కానున్నారు. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకొని.. విదేశాల్లో భారత జట్టు ప్రదర్శన మెరుగయ్యేందుకు చేపట్టాల్సిన మార్పులు, ఆటగాళ్ల ఎంపిక, వ్యూహాలపై వివరంగా చర్చించనున్నారు. ఈ సమావేశంలో తక్షణ నిర్ణయాలేవి తీసుకోనప్పటికీ గంభీర్, శ్రేయ్యర్ ఇద్దరికీ ఒక వార్నింగ్ ఇచ్చే అవకాశం ఉంది. గంభీర్‌కు 2027 వరకు ఒప్పందం ఉన్నందున అతని పదవికి వచ్చే ముప్పు ఏం లేనప్పటికీ, వన్డే, టీ20 క్రికెట్‌లో జట్టు ఘోర ప్రదర్శన ఒత్తిడిని పెంచుతోంది. టెస్ట్‌ల్లో భారత ప్రదర్శన మరీ నాసిరకంగా తయారైంది. పరిస్థితులు ఇలానే కొనసాగితే 2027 వన్డే ప్రపంచకప్‌లో కూడా భారత్ పేలవ ప్రదర్శన కనబర్చే అవకాశం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దాంతోనే గంభీర్‌తో అత్యవసర సమావేశానికి బీసీసీఐ సిద్ధమైనట్లు తెలుస్తోంది. కొత్త టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ వైఖరిపై కూడా ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉంది. కాకపోతే అతనికి మరికొన్ని సిరీస్‌ల వరకు అవకాశం ఇవ్వవచ్చు. 2026 ఆసియా గేమ్స్‌లో భారత్ గోల్డ్ మెడల్ సాధిస్తే అతనిపై ఉన్న ఒత్తిడి తగ్గనుంది.

## శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్

**రిషభ్ పంత్ రీఎంట్రీ అవకాశం!?**




జింబాబ్వే పర్యటన అనంతరం భారత జట్టు శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027లో భాగంగా శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. ఆగస్ట్ 15 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుంది. గతేడాది నవంబర్‌లో సొంతగడ్డపై సౌతాఫ్రికాతో జరిగిన రెండు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా 0-2తో క్లీన్ స్వీప్ అయ్యింది. గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టెస్ట్‌ల్లో టీమిండియా పేలవ ప్రదర్శన కనబరుస్తోంది. ప్రస్తుతం డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో ఐదో స్థానంలో ఉన్న టీమిండియా ఫైనల్ చేరాలంటే తమ తదుపరి 9 టెస్ట్‌ల్లో ఏడు గెలవాలి. శ్రీలంకతో రెండు, న్యూజిలాండ్‌తో రెండు, ఆస్ట్రేలియాతో సొంతగడ్డపై టీమిండియా ఐదు టెస్ట్‌లు ఆడాల్సి ఉంది. శ్రీలంకపై విజయం సాధిస్తేనే టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు సజీవంగా ఉండనున్నాయి. శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు ఇంకా జట్టును ప్రకటించలేదు. ఐపీఎల్ 2026 సీజన్ అనంతరం అఫ్గానిస్థాన్‌తో టీమిండియా ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడింది. కానీ ఇది డబ్ల్యూటీసీలో భాగం కాదు. ఈ మ్యాచ్‌కు దూరంగా ఉన్న జస్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా శ్రీలంక పర్యటనతో రీఎంట్రీ ఇవ్వనున్నారు. దాంతో గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబేలు ఉద్వాసనకు గురవ్వనున్నారు. నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ గాయాలతో ఇబ్బంది పడుతుండటం సెలెక్టర్లకు తలనొప్పిగా మారింది. సరైన టీమ్ కాంబినేషన్‌కు ఈ ఇద్దరూ కీలకం. ఒకవేళ నితీష్ రెడ్డి ఈ సిరీస్‌కు దూరమైతే టీమిండియా స్పెషలిస్ట్ బ్యాటర్‌ను తీసుకునే అవకాశం ఉంది. రుతురాజ్ గైక్వాడ్, సర్ఫరాజ్ ఖాన్‌లో ఒకరికి అవకాశం దక్కుతుంది. సుందర్ దూరమైతే హర్ష్ దూబేకు చోటు దక్కుతుంది. జడేజా, మానవ్ సుతార్‌తో పాటు హర్ష్ దూబే స్పిన్ బాధ్యతలు పంచుకుంటారు. ఆఫ్ స్పిన్నర్ కావాలనుకుంటే 33 ఏళ్ల సరాన్ష్ జైన్‌కు అవకాశం దక్కుతుంది. ఇటీవల శ్రీలంక-ఏతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్-ఏ తరఫున సరాన్ష్ జైన్ ఆడాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన సరాన్ష్ జైన్‌కు ఇప్పటి వరకు టీమిండియా పిలుపు దక్కలేదు. నెంబర్ 3 బ్యాటర్‌గా సాయి సుదర్శన్ తన స్థానాన్ని నిలబెట్టుకోనుండుగా.. దేవదత్ పడిక్కల్ అతనికి బ్యాకప్‌గా అవకాశం అందుకోనున్నాడు. మహమ్మద్ సిరాజ్ రీఎంట్రీ ఇవ్వనుండగా.. ప్రసిధ్ కృష్ణను జట్టులో కొనసాగించనున్నారు. ఈ ఇద్దరూ బుమ్రాతో కలిసి పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు.

# జింబాబ్వే గడ్డపై టీమిండియా జోరు


- భారత్? చేతిలో జింబాబ్వేను చిత్తు
- 90 పరుగుల తేడాతో ఘన విజయం
- 2-0తో టీ20 సిరీస్ భారత్ కైవసం
- ఇషాన్, తిలక్ విధ్వంసకర ఇన్నింగ్స్




జింబాబ్వేతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో భారత్ 90 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. 3 మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. 220 పరుగుల లక్ష్యంతో ఛేదనకు దిగిన జింబాబ్వే 17.5 ఓవర్లలో 129 పరుగులకే ఆలౌటైంది. బ్రియాన్ బెన్నెట్ 32, మారుమని 24, ర్యాన్ బర్ల్ 20, బ్రాడ్ ఎవాన్స్ 19 రన్స్ చేశారు. భారత బౌలర్లలో అభిషేక్ శర్మ 3, ప్రిన్స్ యాదవ్, యశ్ ఠాకూర్ చెరో 2 వికెట్లు తీశారు. రవి బిష్ణోయ్, శివమ్ దూబె, తిలక్ వర్మ తలో వికెట్ తీశారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 220 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్(44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 81), తిలక్ వర్మ(29 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 60 నాటౌట్) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు. వైభవ్ సూర్యవంశీ(9 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 20) మెరుపులు మెరిపించగా.. శ్రేయస్ అయ్యర్(20 బంతుల్లో 4 ఫోర్లతో 25) పర్వాలేదనిపించాడు. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజర్బానీ, రిచర్డ్ నగర్వ, బ్రాడ్ ఇవాన్స్, న్యూమాన్ న్యాముర్, బ్రియాన్ బెన్నెట్ తలో వికెట్ తీసారు. అనంతరం జింబాబ్వే 17.5 ఓవర్లలో 129 పరుగులకు కుప్పకూలింది. బ్రియాన్ బెన్నెట్(19 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 32), ర్యాన్ బర్ల్(18 బంతుల్లో 2 ఫోర్లతో 20), మరుమని(19 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో అభిషేక్ శర్మ(3/17) మూడు వికెట్లు తీయగా.. యశ్ ఠాకూర్(2/30), ప్రిన్స్ యాదవ్(2/10) రెండేసి వికెట్లు పడగొట్టారు. రవి బిష్ణోయ్, శివమ్ దూబే, తిలక్ వర్మ తలో వికెట్ తీసారు. ముందుగా బౌలింగ్‌లో తేలిపోయిన జింబాబ్వే ఆ తర్వాత బ్యాటింగ్‌లోనూ చేతులెత్తేసింది. భారత అరంగేట్ర పేసర్ యశ్ ఠాకూర్, ప్రిన్స్ యాదవ్ నిప్పులు చెరగడంతో కనీస పోటీ ఇవ్వలేకపోయింది. చివరకు భారత పార్ట్ టైమ్ బౌలర్లు తిలక్ వర్మ, అభిషేక్ శర్మలను ఆడలేక వికెట్లు పారేసుకుంది. భారీ స్కోర్‌ను ఛేదించాలనే ఒత్తిడో ఏమో కానీ.. జింబాబ్వే బ్యాటర్లు ఎవరూ క్రీజులో నిలదొక్కుకునే ప్రయత్నం చేయలేదు. కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్‌కు ఇదే తొలి విజయం కావడం గమనార్హం. ఇరు జట్ల మధ్య ఆఖరి టీ20 ఆదివారం హరారే వేదికగా జరగనుంది.

# హాలీవుడ్ సినిమాలకు దీటుగా 'రామాయణ'

**ప్రపంచ నలుమూలలకు వెళ్తుందని ఇన్‌స్టాలో పోస్ట్**




నితేశ్ తివారీ దర్శకత్వంలో భారీ హంగులతో రూపుదిద్దుకుంటున్న సినిమా 'రామాయణ'. శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్ నటిస్తున్నారు. శుక్రవారం విడుదల కావాల్సిన ఈ సినిమా ట్రైలర్ చివరి నిమిషంలో వాయిదా పడింది. అంతర్జాతీయ స్థాయిలో విడుదల చేయాలని భావించి ట్రైలర్‌ని వాయిదా వేస్తున్నాం. హాలీవుడ్ సినిమాలకు దీటుగా 'రామాయణ' ప్రపంచ నలుమూలలకు వెళ్తుందని పేర్కొంటూ ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు నిర్మాత నమిత్ మల్హోత్రా. ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా అమెరికాలో జరుగుతోన్న శాన్ డియాగో కామిక్-కాన్ 2026 వేడుకల్లో చిత్రబృందం పాల్గొంది. ఈ సందర్భంగా వేడుకలో రణ్‌బీర్ మాట్లాడుతూ.. ఈ సినిమాలో అవకాశం వచ్చినప్పుడు నాలో చాలా భయం, సందేహం ఉండేవి. 'నేను ఇది చేయగలనా, నాకు అంత సామర్థ్యం ఉందా?' అనిపించేది. కానీ ఆ సందేహం చాలా త్వరగానే కృతజ్ఞతా భావంగా మారింది. ఇదొక వరం. జీవితంలో ఒక్కసారి మాత్రమే లభించే అవకాశం. తరతరాలుగా శ్రీరాముడు ఎంతో మందికి ఆత్మ రక్షకుడిగా ఉన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609